నేటి నిజం

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 28-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 198 పేజీలు:6 వెల: రూ.1/-

నర్సాపూర్ నుండి బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విజయవాడ మీదుగా నర్సాపూర్-బెంగళూరు మధ్య 8 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. నర్సాపూర్-బెంగళూరు ప్రత్యేక రైలు (07153) మే 5 నుంచి 26 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.50 గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07154) మే 6 నుంచి 27 వరకు ప్రతి శనివారం ఉదయం 10.50 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది.

రెండు రూట్లలో రైలు పాలకొల్లు, వీరవాసరం, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కోటపాడి, బంగారపేట స్టేషన్లలో ఆగుతుంది.

దేశంలో నిజమైన రైతు రాజ్యాన్ని నెలకొల్పే దిశగా బీఆర్ఎస్ పురోగమించాలి.. ప్రతినిధుల సభలో తీర్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 27: తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన బీఆర్ఎస్ ప్రతినిధుల సభ జరిగింది. ఈ సభలో మంత్రి కేటీఆర్ పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. వాటిలో దేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన తీర్మానం కూడా ఉంది. ఆ తీర్మానంలోని అంశాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రభుత్వం మద్దతిస్తే తప్ప వ్యవసాయ రంగం నిలబడలేని స్థితి దేశమంతా అలుముకొని ఉంది. కానీ ఈ విషయంలో కేంద్రంలో ఇన్నేళ్లుగా పాలించిన ప్రభుత్వాలు ఎన్నడూ రైతుకు అండగా నిలబడలేదు. దేశంలో రైతులు పంట పెట్టుబడి నుంచి పంట కొనుగోలు దాకా అన్నిదశల్లోనూ అష్టకష్టాలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో మాత్రమే దుక్కి దున్నిన దశ నుంచీ పంటల కొనుగోలు దాకా ప్రభుత్వం అడుగడుగునా అండదండలనిస్తున్నది.

రైతుబంధు పథకం ద్వారా ప్రభుత్వమే రైతుకు పంట పెట్టుబడి సాయాన్ని ఏడాదికి ఎకరానికి (రెండు పంటలకు) 10 వేల రూపాయలిస్తున్నది. రైతు ఏ కారణంచేత మరణించినా ఆ కుటుంబం ఆగం కావద్దని రైతు బీమా పథకం ద్వారా ఆ కుటుంబానికి రూ.5 లక్షల సాయం అందిస్తున్నది. రైతుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే ఎల్ఐసీ సంస్థకు చెల్లిస్తున్నది. తెలంగాణలోని రైతుబంధు, రైతు బీమా పథకాలను ఐక్యరాజ్య సమితి కూడా అభినందించడం మనందరికీ గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించింది. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ప్రతి ఏటా 2.9 కోట్ల ఎకరాల పంట సాగవుతున్నది. దీంతో వానాకాలం, యానంగి కలిపి దాదాపు మూడు కోట్ల టన్నుల పంటల దిగుబడి వస్తున్నది.

నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నపూర్ణ అయింది. రైతు బాధలు తెలిసిన రైతుబిడ్డ మన సీఎం కేసీఆర్ ఏ తంటాలు లేకుండా, ఊరూరా కాంటాలు పెట్టించి మొత్తం ధాన్యాన్ని కొంటూ రైతు బాంధవుడిగా నిలిచారు. ఇదే విధంగా దేశమంతటా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను స్థాపించడం ద్వారా అటు రైతుకు వేలు చేయడమేకాకుండా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెద్దఎత్తున కల్పించవచ్చు. అద్భుతమైన ఆహార వైవిధ్యం, సంస్కృతి ఉన్న భారతదేశంలో నేడు పిల్లలు, పెద్దలు విదేశీ మెక్ డొనాల్డ్ తదితర కంపెనీల పిజ్జాలు, బర్గర్లు తింటుండటం సిగ్గుచేటైన విషయం. దేశ పాలకులు సరిగా వ్యవహరిస్తే, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను గొప్పగా అభివృద్ధి చేసి, దేశంలో అద్భుతమైన ఫుడ్ చైన్ నిర్మించవచ్చు.

మన దేశం బ్రాండ్‌తో విదేశాలకు అనేక ఫుడ్ ప్రొడక్టులను ఎగుమతి చేయవచ్చు. కానీ, ఇపుడు దేశంలో ఆ పని జరగడం లేదు. దిగుమతులే తప్ప ఎగుమతులు జరుగుతున్న దాఖలాలు లేవు. ఈ దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. పంటలు పండాల్సిన పొలాల్లో రైతుల శవాలు తేలుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 13 నెలలపాటు రైతులు ధర్నాలు నిర్వహించారు. ఈ ఆందోళనల్లో 750 మంది రైతులు ఆహుతైపోయారు. అయినా ఈ దేశంలోని అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు. రైతు బాధలు తెలిసిన రైతు బాంధవుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ దేశమంతటా విస్తరించి, పంటలు పండించే రైతులను పాలకులుగా మార్చాలని, హలం పట్టిన చేతులతో కలం పట్టించి చట్టాలను తయారు చేయాలని, మట్టిని పిసికిన చేతులు మంచి ప్రణాళికలను రూపొందించాలని, రైతు సంక్షేమం వర్ధిల్లే విధంగా దేశంలో నిజమైన రైతు రాజ్యాన్ని నెలకొల్పే దిశగా బీఆర్ఎస్ పురోగమించాలని ఈనాటి పార్టీ ప్రతినిధుల సభ తీర్మానిస్తున్నది.

తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి దినోత్సవ సంబురాలు

- పార్టీ జెండాను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబద్ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి దినోత్సవ సంబురాలు జరుగుతున్నాయి. తెలంగాణ భవన్ చేరుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆ తర్వాత పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంట ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరారవు, సంతోష్ కుమార్, మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధుసూదనా చారి, ఎమ్మెల్యే బాల్క సుమన్ ఉన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ జరుగుతున్నది. ఈ సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జడ్పీ, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మొత్తం 279 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలపై చర్చించి ఆమోదించనున్నారు. భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

జీఎస్టీతో నల్లధనానికి చెక్ పెట్టాం

-డీబీటీతో అవినీతి అంతమైంది
-దీంతో అవినీతిపరులు తనపై కోపంగా ఉన్నారని
-ఓ జాతీయ ఛానెల్ సమ్మిట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఓ జాతీయ ఛానెల్ సమ్మిట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీతో నల్లధనానికి చెక్ పెట్టామన్నారు. డీబీటీతో అవినీతి అంతమైందని, దీంతో అవినీతిపరులు తనపై కోపంగా ఉన్నారని మోదీ చెప్పారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేకూరుతోందన్నారు. హౌజింగ్ స్కీమ్, ముద్ర రుణాల గురించి ప్రధాని ప్రస్తావించారు. మూడు కోట్ల 75 లక్షల మందికిపైగా ఇళ్లు కట్టించి ఇచ్చామన్నారు. ఇంటి యాజమాన్య హక్కులు మహిళలకు ఇచ్చామని, కోట్లాది మంది సోదరీమణులు లక్షాధికారులయ్యారని ప్రధాని చెప్పారు. తమకు అందుతున్న వాటాతో పేద ప్రజలు సామాజిక న్యాయం జరుగుతోందని భావిస్తున్నారని మోదీ చెప్పారు. ముద్రా పథకం ద్వారా కోట్లాది మంది చిరువ్యాపారులకు రుణాలు అందించామన్నారు. తమ తొమ్మిదేళ్ల పాలనలో 9వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి భారత్ ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని ప్రధాని చెప్పారు. 9 సంవత్సరాలుగా దళితులు, పేదల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకొచ్చామని మోదీ చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా పేద ప్రజల కోసం 80 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. కోవిడ్ సమయం నుంచి నాలుగున్నర లక్షల కోట్ల రూపాయలతో పేద ప్రజలకు అన్న యోజన ద్వారా ఉచితంగా బియ్యం అందిస్తున్నామని ప్రధాని చెప్పారు. మన్‌రేగా డబ్బులు కార్మికులకు 15 రోజుల్లోనే అందుతున్నాయని చెప్పారు. లక్షల కోట్లు దుర్వినియోగం కాకుండా కాపాడామన్నారు. కోవిడ్ సమయంలో అత్యంత నాణ్యమైన స్వదేశీ వ్యాక్సిన్లు తయారు చేశామని మోదీ చెప్పారు. ఇతర దేశాల వాళ్లు తయారు చేస్తున్నప్పుడు దేశీయంగా వ్యాక్సిన్లు తయారు చేయడం ఎందుకని కొందరు ప్రశ్నించారని మోదీ గుర్తు చేశారు. ఇతర దేశాలకు కూడా వ్యాక్సిన్లు పంపిణీ చేశామన్నారు. డిజిటల్ ఇండియాను కూడా పక్కదారి పట్టించేందుకు కొందరు యత్నించారని మోదీ చెప్పారు. డిజిటల్ ఇండియా ద్వారా దేశ ఆర్థిక స్వరూపాన్నే మార్చేశామన్నారు. చాయ్ దుకాణం నుంచి కూరగాయల దుకాణాల వరకూ డిజిటల్ పేమెంట్స్ అవుతున్నాయని మోదీ చెప్పారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ పేమెంట్స్ భారత్‌లోనే జరుగుతున్నాయని మోదీ గుర్తు చేశారు. సంక్షేమ పథకాల లబ్దిదారుల్లో పది కోట్ల మంది నకిలీ పేర్లతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిధులు పంచారని, తాము నకిలీలను ఏరిపారేశామన్నారు. అవినీతి, కుటుంబ రాజకీయాలపై తమ పోరు కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు సాధించే దిశగా బీఆర్ఎస్ అప్రతిహతంగా పురోగమించాలి-కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27:దేశంలో పరిపాలన అధ్వాన్నంగా ఉన్నదని, ఇతర దేశాలు శరవేగంగా అభివృద్ధి చెందుతుంటే భారతదేశం మాత్రం పాలకుల వైఫల్యంవల్ల అభివృద్ధిలో వెనుకబడిందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. అణుబాంబు విస్ఫోటనంలో అన్నీ కోల్పోయిన జపాన్ బూడిదలోంచి లేచిన ఫీనిక్స్ పక్షిలా అభివృద్ధిలో ఆకాశాన్నందుకున్నదని చెప్పారు. ఆటో మొబైల్ మొదలుకొని అనేక సాంకేతిక పరికరాల ఉత్పత్తిలో నేడు ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదిగిందన్నారు. కనీసం మంచి నీళ్లు కూడా లేని సింగపూర్ ప్రపంచం నివ్వెరపోయేలా అభివృద్ధి చెందిందని చెప్పారు.

అదేవిధంగా దక్షిణ కొరియా, మలేషియా తదితర దేశాల విజయగాథలెన్నో మన కళ్లముందే ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆ విజయ గాథల నుంచి మనం నేర్చుకోవాల్సిన అంశాలెన్నో ఉన్నాయని, తీసుకోవాల్సిన స్ఫూర్తీ ఉన్నదని చెప్పారు. కానీ మన దేశ పాలకులకు అదేం పట్టదని, మూస పద్ధతిలో గుడ్డెద్దు చేలో పడ్డట్టు దేశ పరిపాలన సాగుతున్నదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఈ మూసను బద్దలు కొడుతూ నవీన దృక్పథంతో, నూతన చేతనతో దేశంలో గుణాత్మక పరివర్తనను సాధించే లక్ష్యాన్ని స్వీకరించిందని చెప్పారు.

పార్టీల గెలుపే గెలుపు కాకూడదని, అది ప్రజల గెలుపు కావాలని బీఆర్ఎస్ నమ్ముతున్నదని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ కేవలం ఎన్నికల కోసమో, అధికారం కోసమో పుట్టిన పార్టీ కాదని, భారతదేశంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన పరివర్తనను సాధించేందుకే బీఆర్ఎస్ పుట్టిందని అన్నారు. ఈ దిశగా ప్రజల ఆలోచనా సరళిలోనూ, వారి జీవితాల్లోనూ గుణాత్మకమైన మార్పును సాధించే దిశగా బీఆర్ఎస్ అప్రతిహతంగా పురోగమించాలని ఈ సభ తీర్మానిస్తున్నదన్నారు.

భారత్ మరోసారి సర్జికల్ దాడులు జరిపే అవకాశం

-భయంతో వణికిపోతోన్న పాకిస్థాన్

న్యూఢిల్లీ, ఇస్లామాబాద్ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో ఈ నెల 20న రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్ జవాన్లు ప్రయాణిస్తున్న ట్రక్కుపై లష్కర్ ఎ తొయిబా అనుబంధ సంస్థ పీపుల్స్ యాంటీ-ఫాసిస్ట్ ఫ్రంట్ (దాడి జరిపిన నాటి నుంచి పాకిస్థాన్ భయంతో వణికిపోతోంది. భారత్మరోసారి సర్జికల్ దాడులు జరిపే అవకాశం ఉందని పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. ఇప్పటికే భారత్ తమ గగనతలంలోకి జొచ్చుకువచ్చిందని పాక్ సైన్యం వెల్లడించింది. పాకిస్థాన్‌పై భారత్ సర్జికల్ దాడులు జరిపే అవకాశం ఉందని అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జరపకపోవచ్చని భారత్‌లో పాక్ మాజీ హై కమిషనర్ అబ్దుల్ బాసిత్ చెప్పారు. ఓ పక్క షాంఘై సహకార సంస్థకు, మరో పక్క జీ20 దేశాలకు భారత్ ప్రస్తుతం అధ్యక్షత వహిస్తున్న తరుణంలో పాకిస్థాన్‌పై సర్జికల్ దాడులు జరపకపోవచ్చని బాసిత్ అంచనా వేస్తున్నారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు భారత్ పాకిస్థాన్‌పై సర్జికల్ దాడులు జరిపే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అదే సమయంలో పూంఛ్‌లో ఉగ్రవాదులు సైన్యాన్ని లక్ష్యం చేసుకున్నారని, పౌరులను కాదంటూ ఆయన ఉగ్రదాడిని సమర్థించారు.

మరోవైపు పాక్ మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ బాజ్వా ఇటీవల యూకే44 ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ సైన్యం పరిస్థితి దారుణంగా ఉందని, భారత్‌తో తలపడే పరిస్థితిలో లేదని వెల్లడించడంతో కలకలం రేగింది. పాక్ సైన్యానికి సంబంధించిన వాహనాలకు కనీసం డీజిల్ కూడా అందుబాటులో లేదని, పాక్ ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే అని ఆయన వ్యాఖ్యానించడంతో దుమారం రేగింది. దీనిపై పాక్ ఆర్మీ స్పందించింది. యుద్ధం కనుక వస్తే భారత్‌కు తగిన జవాబు చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పాక్ ఆర్మీకి చెందిన మేజర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చెప్పారు. తమ ఎయిర్‌ఫోర్స్ బలగాలు సదా సిద్ధంగా ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. దీనికి తోడు భారత సైన్యాధికారులు పూంచ్, రాజౌరీలో పర్యటించారు. ఈ సెక్టార్లలో సన్నద్ధతను నార్తర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టెనెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ పరిశీలించారు. సైనిక బలగాలతో ఆయన మాట్లాడారు. దీంతో పాకిస్థాన్‌లో అలజడి మరింత పెరుగుతోంది. పూంఛ్‌లో ఏప్రిల్ 20న పీఏఎఫ్ఎఫ్ జరిపిన దాడిలో ఐదుగురు రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్ జవాన్లు చనిపోయారు. సరిగ్గా.. 2021లో ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలోనే పీఏఎఫ్ఎఫ్ ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. 2019లో అల్ ఖైదా ప్రేరణతో పురుడుపోసుకున్న ఈ ఉగ్రసంస్థ.. జైషే మహమ్మద్‌కు అనుబంధంగా పనిచేస్తోంది. యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షిస్తూ రిక్రూట్‌మెంట్లకు పాల్పడుతోంది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన పలు ఉగ్రదాడుల్లో పీఏఎఫ్ఎఫ్ పాత్ర ఉండడం, దేశంలోని పలు ప్రాంతాల్లో విధ్వంసాలకు కుట్రలు పన్నడంతో కేంద్ర హోంశాఖ ఈ ఏడాది జనవరిలో ఈ సంస్థపై నిషేధం విధించింది.

2019 ఫిబ్రవరి14న పుల్వామాలో జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చనిపోయారు. దీంతో ఫిబ్రవరి 26న 12 మిరాజ్ 2000 ఫైటర్ జెట్స్‌తో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బలగాలు పాక్‌లోని బాలాకోట్‌లో ఉన్న జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాద శిక్షణా కేంద్రాలపై సర్జికల్ దాడులు జరిపి నామరూపాల్లేకుండా చేశాయి. సరిగ్గా ఈ తరహాలోనే భారత్ మరోసారి సర్జికల్ దాడులకు పాల్పడుతుందని పాక్ హడలిపోతోంది.

బీసీ సంక్షేమంలోనూ తెలంగాణ దేశానికి ఆదర్శం : మంత్రి గంగుల



హైదరాబాద్, ఏప్రిల్ 27: బీసీ సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గంగుల కమలాకర్అన్నారు. గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలు రవీంద్రభారతీలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఆయన మాట్లాడుతూ నాటి భగీరథ మహర్షి దివి నుంచి భువికి గంగను తీసుకు వస్తే అపర భగీరథుడు సీఎం కేసీఆర్(అఓ ఐఅఖీ)నేడు గోదావరి జలాలను తెచ్చి తెలంగాణ పొలాలకు పారిస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ తో ఇంటింటికి తాగునీరు అందించిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్‌దేనని అన్నారు. 310 బీసీ గురుకులాలను ప్రపంచస్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు.

బీసీల ఆత్మగౌరవం కోసం వేల కోట్ల విలువైన కోకాపేట్, ఉప్పల్ భగాయత్ లాంటి ప్రాంతాల్లో 41 కుల సంఘాలకు 87.3 ఎకరాల్లో 95 కోట్లతో ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. భగీరథ మహర్షి వారసులైన సగరులకు సైతం కోకాపేట్ లో రెండు ఎకరాలను కేటాయించడమే కాకుండా రెండు కోట్ల నిధులను ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, సగర సంగం అధ్యక్షుడు శేఖర్,

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వందకుపైగా సీట్లు సాధిస్తాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 27: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వందకుపైగా సీట్లు సాధిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్లీనరీలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లీనరీకి హాజరైన ప్రతినిధులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. 'మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో 63, రెండో అసెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో 100కుపైగా సీట్లు గెలుస్తాం. నియోజకవర్గం వారీగా ప్రభుత్వం నుంచి కూడా ఇద్దరు నాయకులు బాధ్యతలు తీసుకోవాలి. పల్లెనిద్ర వంటి కార్యక్రమాలతో జనంతో మమేకం కావాలి. కరెంటు, రోడ్లు, ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, పశుసంపద, మత్స్య సంపద ఇలా ప్రతీ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశమే ఆశ్చర్యపోయే ప్రగతిని నమోదు చేసింది.

తెలంగాణ రాష్ట్ర ప్రగతిని చూసేందుకు మహారాష్ట్ర వాళ్లు సొంత బండ్లేసుకుని వచ్చి చూసిపోతున్నారు. క్యాడర్‌లో అసంతృప్తిని తగ్గించే చర్యలు చేపట్టండి. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం, ప్రజలతో కమ్యూనికేషన్స్ పెంచుకోవడం, నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణను చేపట్టాలి. మన ప్రభుత్వం అధికారంలోకి రావడమనేది పెద్ద టాస్క్ కాదు. మునపటి కన్నా ఎక్కువ సీట్లు రావాలి అనేది ప్రాధాన్యతాంశం. ఎలక్షన్ షుడ్ బీ నాట్ బై చాన్స్.. బట్ బై చాయిస్. దూపయినప్పుడు బావి తవ్వుతం అనే రాజకీయం నేటి కాలానికి సరిపోదు. తప్పక విజయం సాధిస్తాం. బీఆర్ఎస్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడానికి టీవీ యాడ్స్, ఫిల్మ్ ప్రొడక్షన్ కూడా మన పార్టీ నుంచి భవిష్యత్తులో చేపట్టవచ్చు. అవసరమైతే పార్టీ ఆధ్వర్యంలో టీవీ ఛానల్‌ను సైతం నడపొచ్చు' అన్నారు.

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ
సౌజన్యంతో
కవన కిరణాలు తెలుగు సాహితీ సమాళ్ళ
ఆధ్వర్యంలో
కవన కిరణాలు మూడవ కవితా సంకలనం,
పి. పద్మావతి గారి
'అమృత ధారలు',
'దివిటీలు',
'జీనేకా నామ్ జిందగి' (హిందీ)
మరియు
ఎం.వి.ఉమాదేవి గారి
'వనజ శతకం'
పుస్తకాల ఆవిష్కరణ
తేది: 29-04-2023 శనివారం,
ఉ. 9.00 గం.ల నుండి మ. 1.00 గం.ల వరకు
వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం, హైదరాబాద్.
ముఖ్య అతిథులు
శ్రీ కె.వి.రమణాచారి గారు
(జీఏఎస్(ర)తెలంగాణ ప్రభుత్వ సలహాదారు)
శ్రీ నందిని సిధారెడ్డి గారు
(తెలంగాణ సాహిత్య అకాడమి మాజి చైర్మన్)
గౌరవ అతిథులు
శ్రీ బైస దేవదాసు గారు
(నేటి నిజం పత్రిక సంపాదకులు)
శ్రీ దేవానంద్ నాగెల్ల గారు
(బహుజన సాహిత్య అకాడమి మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు)
ఆత్మీయ అతిథులు
శ్రీ పోతు రాజారాం గారు
(ఆంధ్ర మహాసభ మాజి చైర్మన్)
శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు
(సినీ,టివి గీత రచయిత)
శ్రీ సాహిత్య ప్రకాశ్ గారు
(సినీ,టివి నటులు)
శ్రీ డా.అనిల్ కుమార్ గారు
(సాహిత్య, సామాజిక సేవకులు)
శ్రీ దీపక్ న్యాతి గారు
(సినీ దర్శకులు, నంది అవార్డు గ్రహీత)
శ్రీమతి పి.పద్మావతి గారు
(అమృత ధారలు, దివిటీలు రచయిత్రి)
శ్రీ జి.జి.రావు గారు
(ప్రధాన కార్యదర్శి)
సభాధ్యక్షులు:
శివ మంచాల
సాహిత్య సామాజిక విశిష్ట సేవారత్న జాతీయ పురస్కారం 2023. పురస్కార గ్రహీతలు:
శ్రీ బైస దేవదాసు గారు
శ్రీ పోతు రాజారాం గారు

నేటి కందం- నేటికి అందం
నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం
కోం పనిచేయు ప్రాంతమందున
ననయము భద్రతను గోరి -ఆత్మీయతతో
మన చేసెడి పాత్రికి - వల
సిన భద్రత గూర్చవలయు చిన్నియ పిత్రీ
(ఏప్రిల్ 28 పనిచేసే ప్రాంతంలో భద్రత కల్పనా దినోత్సవం
April 28: World Day for Safety at Work place
-రాధశ్రీ
సెల్:9494481210

భారతీయులు సంతోషానికి దూరంగా ఉన్నారా?..!

(తాజాగా విడుదలైన "ప్రపంచ సంతోష సూచక-2023" ఆధారంగా)

ప్రపంచ దేశాల్లో ప్రజల ఆనందమయ జీవితాలను శాస్త్రీయంగా విశ్లేషించిన 'యూయన్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ సొల్యూషన్స్ నెట్‌వర్క్(యూయన్ యస్‌డియస్‌యన్)' 11వ నివేదిక ఆధారంగా 'ప్రపంచ సంతోష సూచక-2023(వరల్డ్ హాపీనెస్ ఇండెక్స్-2023)' జాబితాను తాజాగా విడుదల చేసింది. 2012 నుంచి ప్రతి ఏట విడుదల చేస్తున్న ప్రపంచ సంతోష సూచక జాబితా నిర్ణయించడానికి అవినీతి అవగాహన, దాతృత్వ గుణం, జీవిత ఎంపికల్లో స్వేచ్ఛ, ఆరోగ్య సగటు ఆయుర్దాయం, సామాజిక మద్దతు, తలసరి జీడిపీ, అన్యాయ అక్రమాల వేదన అనబడే పలు అంశాలను తీసుకొని "గ్యాలప్ వరల్డ్ పోల్" ప్రశ్నావళితో ప్రపంచ ఆనందమయ సూచికను నిర్ణయించడం జరిగింది.

ప్రపంచ సంతోష సూచిక-2023 జాబితాలో తొలి 10 దేశాలు:

అత్యంత ఆనందమయ దేశంగా గత ఆరు ఏండ్లగా ఫిన్‌లాండ్ తొలి స్థానంలో నిలవడం గమనించారు. తరువాత స్థానాల్లో డెన్మార్క్(2), ఐస్‌లాండ్(3), ఇజ్రాయిల్(4), నెథర్‌లాండ్(5), స్వీడెన్(6), నార్వే(7), స్విట్జర్‌లాండ్(8), లక్సెన్‌బర్గ్(9), న్యూజిలాండ్(10) దేశాలు తొలి 10 స్థానాల్లో నిలిచాయి. వీటితో పాటు ఆస్ట్రేలియా(12), కెనడా(13), ఐర్లాండ్(14), అమెరికా(15), యూకె(19) స్థానాల్లో నిలిచాయి. యుద్ధంతో సతమతమవుతున్న రష్యా(70), ఉక్రెయిన్(92) దేశాలు కూడా ఇండియా కన్న మెరుగైన స్థానాల్లోన నిలవడం జరిగింది. అత్యంత అసంతృప్త లేదా సంతోషం కరువైన దేశాలుగా అఫ్ఘానిస్థాన్(137), లెబనాన్(136), జింబాబ్వే(135), కాంగో(134) దేశాలు జాబితాలో చిట్ట చివరన ఉన్నాయి.

ప్రపంచ సంతోష సూచీ-2023లో ఇండియాకు 126వ స్థానం:

ప్రపంచ సంతోష సూచీ-2023 ఆధారంగా తయారు చేసిన 137 దేశాల జాబితాలో ఇండియాకు 126వ స్థానం లభించడం కొంత విచారాన్ని కలిగిస్తున్నది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన యంగ్ ఇండియాతో పోల్చితే నేపాల్(78), పాకిస్థాన్(108), శ్రీలంక(112) బంగ్లాదేశ్(118), మియన్మార్(117), లాంటి ఇరుగు పొరుగు దేశాలు కూడా మెరుగైన స్థానంలో ఉండడం మరింత బాధకు కారణం అవుతున్నది. గత ఏడాది నివేదికలో 136వ (146 దేశాల జాబితాలో) స్థానంతో పోల్చితే నేడు ఇండియాకు 126వ స్థానం దక్కడం కొంత ఊరటను కలిగిస్తున్నది. పెరుగుతున్న పట్టణీకరణ, అధిక నగర జనసాంద్రత, ఆదాయాలు క్షీణించడం, నిరుద్యోగం పెరగడం, అవినీతి విచ్చలవిడిగా పెరగడం, వైద్య ఖర్చులు అధికం కావడం, మహిళల అభద్రత, పర్యావరణ కాలుష్యం, మానసిక క్షేమం తరగడం లాంటి కారణాలతో భారతీయుల సంతోషం హరించుకుపోతున్నట్లు విశ్లేషించారు.

నివేదికను ఖండించిన ఇండియా:

ప్రపంచ సంతోష సూచిక-2023 నివేదికలో ఇండియాకు 126వ స్థానంగా అసంతృప్తి అధికంగా, ఆనందమేలేని దేశంగా చూపడాన్ని భారత ప్రభుత్వం ఖండించింది. భారత విదేశాంగ మంత్రి యస్ జయశంకర్ నివేదిక పట్ల మాట్లాడుతూ ఈ నివేదిక రూపొందించడానికి ఎంపిక చేసుకున్న ప్రశ్నావళి పశ్చిమ దేశాల జీవన విధానాలకు మాత్రమే అనుకూలంగా ఉందని, భారత దేశంలోని హైదరాబాదు, బెంగళూరు, చెన్నై లాంటి మహానగరాలను పరిశీలిస్తే ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సంతోషకర జీవన విధానం అర్థం అవుతాయని మంత్రి తెలిపారు. కుటుంబ వ్యవస్థ, ఉమ్మడి కుటుంబాలు, తల్లితండ్రులతో పిల్లల అనుబంధాలు, కుటుంబ సభ్యులు అందరు కలిసి భోజనం చేయడం, కష్టసుఖాలను పంచుకోవడం, తల్లితండ్రుల అంగీకారంతో పిల్లలు వివాహాలు చేసుకోవడం, మానవీయ విలువలు ప్రదర్శించడం, ఉన్న దానితో ఆనందంగా జీవించడం లాంటి అంశాలను ప్రశ్నావళిలో చేర్చితే పశ్చిమ దేశాల కన్న ఇండియా ఆనందంలో ఎంతో ముందుంటుందని తెలిపారు.

కరోనా అనంతరం పెరిగిన దానగుణం:

కరోనా మహమ్మారికి ముందుతో పోల్చితే 2020-2022 మధ్య మూడేళ్లలో ఆశావహ దృక్పథం, దాతృత్వ గుణం ప్రజల్లో 25 శాతం పెరిగినట్లు తేల్చారు. అపరిచితులకు చేయూతనివ్వడం, ఇరుగుపొరుగుకు సహాయం చేయడం లాంటి అంశాల్లో మానవాళికి కరోనా విపత్తు మానవీయ పాఠం, నిలకడలను నేర్పిందని వివరించబడింది. కోవిడ్-19 విజృంభణతో డబ్బుతో ప్రాణాలు కాపాడుకోలేమని, ఆసుపత్రిలో బెడ్ దొరక్క మరణాన్ని పొందారని మనకు తెలిసింది.

ఐరాసకు చెందిన యస్‌డియస్‌యన్ నివేదిక ఎలా ఉన్నా భారత ప్రజలు మానవీయత పండిన మూర్తులని, దానగుణంలో కర్ణుడు మనకు ఆదర్శమని, నైతిక సమాజ నిర్మాణం మనకు ప్రత్యేకమని, కుటుంబ విలువలు మన పునాదులని, సామాజిక పరస్పర అవగాహన మన ప్రత్యేకతని, న్యాయమే మన ఊపిరని నిరూపిస్తూ రాబోయే రోజుల్లో యువ భారతం ప్రపంచ దేశాలకు గురుస్థానంలో ఉండాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సిడ్‌నీలో తరువాతి క్వాడ్ సమిట్‌కు ఆతిథేయిగా వ్యవహరించనున్నందుకు ధన్యవాదాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:ఆస్ట్రేలియా లోని సిడ్ నీ లో జరగబోయే తరువాతి క్వాడ్ శిఖర సమ్మేళనాని కి ఆతిథేయి గా వ్యవహరించనున్న ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ ఏంథనీ అల్బనీ స్ కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ధన్యవాదాల ను వ్యక్తం చేశారు.

ఆస్ట్రేలియా ప్రధాని ట్వీట్ కు ప్రధాన మంత్రి సమాధానాన్ని ఇస్తూ , "సిడ్ నీ లో జరగనున్న తరువాతి క్వాడ్ సమిట్ కు ఆతిథేయి గా వ్యవహరించనున్నందుకు గాను ఏంథ్రీఎనీఓఖ కు ధన్యవాదాలు. ఈ శిఖర సమ్మేళనం తో స్వేచ్ఛాయుక్తం అయినటువంటి, అరమరికల కు తావు ఉండనటువంటి మరియు సంబంధి వర్గాలు అన్నిటి ని కలుపుకొని పోయేటటువంటి ఇండో-పసిఫిక్ కు పూచీ పడడానికి గాను మనం జరుపుతున్న ప్రయాసల కు ప్రోత్సాహం లభిస్తుంది.

నేను నా యాత్ర మరియు మన సకారాత్మకమైనటువంటి కార్య సూచీ ని ముందుకు తీసుకు పోవడం కోసం వివిధ రంగాల లో క్వాడ్ సంబధి సహకారాన్ని బలపరచే విషయం లో చర్చించడానికి ఉత్సాహం తో వేచివున్నాను." అని ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

ఇస్పాట్ రాజ్‌భాషా సమ్మాన్ మొదటి బహుమతిని కైవసం చేసుకుని తిరిగి కీర్తిని దక్కించుకున్న ఆర్ఐఎన్ఎల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: ఉక్కు మంత్రిత్వ శాఖ నిర్వహించే ఇస్పాట్ రాజ్‌భాషా సమ్మాన్ మొదటి బహుమతిని 2021-22 సంవత్సరానికి ఆర్ఐఎన్ఎల్ గెలుచుకుంది. సోమవారం శ్రీనగర్‌లో నిర్వహించిన హిందీ సలాహ్‌కార్ సమితి సమావేశంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును కేంద్ర ఉక్కు, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే ఆర్ఐఎన్ఎల్ సిఎండి శ్రీ అతుల్ భట్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఉక్కుశాఖ కార్యదర్శి శ్రీ నాగేంద్రనాథ్ సిన్హా, అధికార భాషా విభాగం కార్యదర్శి శ్రీమతి అన్సులి ఆర్య, ఉక్కు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీమతి రుచికా చౌధరి గోవిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐఎన్ఎల్ ప్రచురించే సంస్థాగత హిందీ పత్రిక రాష్ట్రీయ ఇస్పాత్ సుగంధ్ మార్చి నెల సంచికను కూడా శ్రీ కులాస్తే విడుదల చేశారు. సంస్థలో హిందీ భాషను సమర్థవంతంగా అమలయ్యేలా చూసేందుకు ప్రత్యేక కృషి చేసిన ఆర్ఐఎన్ఎల్ - విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జిఎం (రాజభాష), అడ్మిన్ ఇన్‌ఛార్జి శ్రీ లలన్ కుమార్ సింగ్ కు కూడా మొదటి బహుమతిని అందించారు. ఇ- టూల్స్, ఇ- ఆఫీస్, శిక్షణ, ప్రచురణలు తదితర పలు కార్యకలాపాలు చేపట్టినందుకు ఆర్ఐఎన్ఎల్‌ను హిందీ సలహాకార్ సమితి సభ్యులు ప్రశంసించారు.

విద్యుత్ రంగంలో 'డే-ఎహెడ్ నేషనల్ లెవల్ మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ మెకానిజం' యొక్క సవరించిన ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:విద్యుత్ మంత్రిత్వ శాఖ విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో 'డే-ఎహెడ్ నేషనల్ లెవల్ మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ మెకానిజం' సవరించిన ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేసింది. ఇది వినియోగదారులకు తక్కువ ధరలకు విద్యుత్తును అందించేందుకు దోహదం చేస్తుంది. సవరించిన యంత్రాంగం ప్రకారం సిస్టమ్ డిమాండ్‌ను తీర్చడానికి.. దేశవ్యాప్తంగా చౌకగా ఉత్పత్తి చేసే వనరుల మెరిట్ ఆర్డర్ను అందిస్తుంది.

ప్రస్తుతం ఉన్న విధానంలో ఇది 1.5 గంటల ముందు అందిస్తుండగా తాజా విధానం ఒక రోజు ముందుగానే దీనిని ఖరారు చేసి అందిస్తుంది. ఇది మరిన్ని యూనిట్‌లను ఉత్పత్తి చేయడానికి మరియు ఖర్చు ఆప్టిమైజేషన్‌కు మెరుగైన ప్రణాళికను అందిస్తుంది. అంతేకాకుండా, సవరించిన యంత్రాంగం అన్ని ప్రాంతీయ అస్తిత్వ థర్మల్ పవర్ ప్లాంట్‌లను మరియు తదనంతరం అన్ని అంతర్రాష్ట్ర థర్మల్ జనరేటర్‌లను చేర్చడం ద్వారా ప్రస్తుత యంత్రాంగం యొక్క పరిధిని కూడా విస్తరిస్తుంది.

ప్రస్తుత వ్యవస్థలో, ఎన్టీపీసీ థర్మల్ స్టేషన్లు మాత్రమే మెరిట్ ఆర్డర్ డిస్పాచ్‌లో భాగంగా ఉన్నాయి. రియల్ టైమ్‌లో మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ యొక్క ప్రస్తుత మెకానిజం ఏప్రిల్ 2019లో అమలులోకి వచ్చింది. ఇది సాంకేతిక మరియు గ్రిడ్ భద్రతా పరిమితులను ఎదుర్కొంటూనే, ఉత్పత్తిలో పాన్-ఇండియా యొక్క మొత్తం వేరియబుల్ ధరను ఆప్టిమైజ్ చేసింది. ప్రస్తుత యంత్రాంగం ఫలితంగా పాన్-ఇండియా ప్రాతిపదికన వేరియబుల్ ధర ? 2300 కోట్లకు తగ్గింది.

ఈ ప్రయోజనాలను విద్యుత్ ఉత్పత్తిదారులతో పంచుకోబడ్డాయి. దీనికి తోడు లబ్ధిదారులతో చివరికి వినియోగదారులకు విద్యుత్ ఖర్చు తగ్గుతుంది. ప్రతిపాదిత డే-ఎహెడ్ నేషనల్ మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ మెకానిజం నుండి వచ్చే లాభాలు ఉత్పాదక స్టేషన్లు మరియు వారి వినియోగదారుల మధ్య పంచుకోబడతాయి. దీని వల్ల విద్యుత్ వినియోగదారులకు వార్షిక ఆదా పెరుగుతుంది. ఇది తక్కువ కార్బన్ పాదముద్రలతో ఖర్చులతో కూడుకున్న పద్ధతిలో వనరుల సమృద్ధిని కొనసాగించడంలో రాష్ట్రాలకు సహాయపడుతుంది. డే-ఎహెడ్ నేషనల్ మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ మెకానిజం అవసరమైన నియంత్రణ ప్రక్రియ ద్వారా సీఈఆర్సీ ద్వారా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ స్థాయిలో గ్రిడ్-ఇండియా ద్వారా నిర్వహించబడుతుంది. 2014 నుండి, ప్రభుత్వం 184.6 గిగావాట్ల అదనపు ఉత్పాదక సామర్థ్యాన్ని మరియు 1,78,000 సీసీసీ కి.మీటర్ల ట్రాన్స్‌మిషన్ లైన్‌ను జోడించింది. ఇది మొత్తం దేశాన్ని ఒకే గ్రిడ్‌గా అనుసంధానం చేసింది, ఇది మొత్తం దేశాన్ని ఒకే ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రికల్ సిస్టమ్‌గా మార్చింది. వినియోగదారులకు విద్యుత్ ధరను తగ్గించే లక్ష్యంతో ఈ రంగంలో పోటీని పెంచేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంటోంది.

వైద్య పరికరాల తయారీ రంగానికి సంబంధించిన విధానానికి ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:వైద్య పరికరాల తయారీ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను నూతన విధానం ప్రోత్సహిస్తుంది. పెట్టుబడిదారులు, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా నిధుల సమీకరణ జరుగుతుంది.

మానవ వనరుల అభివృద్ధి: శాస్త్రవేత్తలు, నియంత్రణ నిపుణులు, ఆరోగ్య నిపుణులు, నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు మొదలైన విలువ ఆధారిత మానవ వనరుల అభివృద్ధి కోసం విధానంలో చర్యలు అమలు జరుగుతాయి. వైద్య పరికరాల రంగంలో నిపుణుల నైపుణ్యం, రీస్కిల్లింగ్ , అప్‌స్కిల్లింగ్ కోసం అవసరమైన సహకారాన్ని నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ అందిస్తుంది.

భవిష్యత్ వైద్య సాంకేతికతలు, అత్యాధునిక తయారీ పరిశోధనల కోసం నైపుణ్యం కలిగిన మానవ వనరులు లభించేలా చూసేందుకు భవిష్యత్ అవసరాల కోసం నైపుణ్యం కలిగిన మెడ్‌టెక్ మానవ వనరులను అభివృద్ధి చేయడానికి విదేశాలకు చెందిన పరిశ్రమ వర్గాలు/ విద్యా సంస్థలతో కలిసి ప్రత్యేక చర్యలు అమలు చేయడానికి నూతన విధానం వీలు కల్పిస్తుంది.

బ్రాండ్ రూపకల్పన, చైతన్య కార్యక్రమాలు : వివిధ మార్కెట్ అంశాలను పరిశీలించి తగిన చర్యలు అమలు చేసేందుకు మంత్రిత్వ శాఖ పరిధిలో ప్రత్యేక ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని నూతన విధానంలో ప్రతిపాదించారు. భారతదేశంలో విజయవంతంగా అమలు జరుగుతున్న విధానాలు అమలు చేయడానికి గల అవకాశాలను గుర్తించి, తయారీ, నైపుణ్య రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా అమలు జరుగుతున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేసి అమలు చేయడానికి నూతన విధానం వీలు కల్పిస్తుంది.

వైద్య పరికరాల తయారీ రంగంలో పోటీతత్వ, స్వావలంబన, స్థితిస్థాపకత సాధించి రంగాన్ని వినూత్న పరిశ్రమగా అభివృద్ధి చేయడానికి అవసరమైన సహాయ సహకారాలను నూతన విధానం అందిస్తుంది. దేశ ఆరోగ్య సంరక్షణ అవసరాలు మాత్రమే కాకుండా ప్రపంచం ఆరోగ్య సంరక్షణ అవసరాలు తీర్చే విధంగా నూతన విధానం అమలు జరుగుతుంది. అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి రోగి-కేంద్రీకృత విధానంతో వైద్య పరికరాల రంగాన్ని వేగవంతమైన వృద్ధి మార్గంలో నడపడం లక్ష్యంగా నేషనల్ మెడికల్ డివైజెస్ పాలసీ, 2023 అమలు జరుగుతుంది.

2022-23లో అక్రమంగా మనుష్యులను తరలిస్తున్న 207 మంది అక్రమ వ్యాపారులను అరెస్ట్ చేసి 604 మందిని రక్షించిన ఆర్‌పిఎఫ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:రైల్వే ప్రయాణికులు, ప్రయాణీకుల ప్రాంతం, రైల్వే ఆస్తుల రక్షణ కోసం భారతీయ రైల్వే కి చెందిన రైల్వే రక్షక దళం (ఆర్‌పిఎఫ్) నిరంతరం కృషి చేస్తోంది. రైల్వే ఆస్తులు, ప్రయాణీకుల ప్రాంతం ప్రయాణీకుల భద్రత బాధ్యత ఆర్‌పిఎఫ్ స్వీకరించింది. తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ప్రయాణీకులకు సురక్షితమైన ప్రయాణం అందించి, రైల్వే ఆస్తుల రక్షణ కోసం ప్రతి రోజూ 24 గంటలు నిర్విరామంగా ఆర్‌పిఎఫ్ పనిచేస్తోంది. ప్రయాణికులకు ప్రయాణ సమయంలో భద్రత, రవాణా అవుతున్న నరుకులకు రక్షణ కల్పించడానికి రైల్వేలకు ఆర్‌పిఎఫ్ సహకారం అందిస్తోంది. నేరం జరగకుండా చూడడానికి చర్యలు తీసుకుంటున్న ఆర్‌పిఎఫ్, నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ దేశవ్యాప్తంగా ఉన్న విలువైన రైల్వే ఆస్తులకు రక్షణ కల్పిస్తూ తన బాధ్యతను సమర్థంగా, పటిష్టంగా ఆర్‌పిఎఫ్ నిర్వర్తిస్తోంది.

ఆపదలో ఉన్న పిల్లలను కాపాడి, రక్షించడానికి కేంద్ర మహిళ శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో రైల్వే మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు రూపొందించింది. 05/03/2015 న మార్గదర్శకాలు విడుదల అయ్యాయి. దీనికి అనుగుణంగా మార్గదర్శకాలతో మార్పులు, చేర్పులు చేసి సవరించిన మార్గదర్శకాలను 23.12.2021న విడుదల చేశారు. సవరించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రస్తుతం 143 రైల్వే స్టేషన్లలో పిల్లల సంరక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వివిధ కారణాల వల్ల కుటుంబం నుంచి విడిపోయిన/ కోల్పోయిన పిల్లలను తిరిగి కుటుంబాలకు అప్పగించడంలో ఆర్‌పిఎఫ్ కీలక పాత్ర పోషిస్తోంది. 2022 - 2023 ఆర్థిక సంవత్సరంలో సంరక్షణ ,రక్షణ అవసరమైన 17000 కంటే ఎక్కువ మంది పిల్లలు భారతీయ రైల్వే ను ఆశ్రయించారు. వీరికి ఆర్‌పిఎఫ్ అండగా నిలిచి తగిన సహకారం అందించింది.

రైళ్లు/రైల్వే స్టేషన్‌లలో సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలను గుర్తించి రక్షించడానికి భారతీయ రైల్వే శాఖ 'నాన్హే ఫారిస్టే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆపదలో ఉన్న పిల్లలను కాపాడి వారికి అండగా నిలవాలన్న లక్ష్యంతో ప్రారంభమైన కార్యక్రమం ఫలితాలను చూపుతోంది.

మానవ అక్రమ రవాణాను నివారించడానికి రైల్వే శాఖ కఠిన చర్యలు అమలు చేస్తోంది. మానవ అక్రమ రవాణా జరగకుండా చూడడానికి 2022 లో మార్గదర్శకాలు విడుదల అయ్యాయి. దీనికి అనుగుణంగా పోలీసుస్టేషన్ స్థాయిలో ఆర్‌పిఎఫ్ దేశం వివిధ ప్రాంతాలలో 740 యూనిట్లు ఏర్పాటు చేసింది. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న సంస్థలు/ వ్యక్తులను గుర్తించి మానవ అక్రమ రవాణాను నిరోధించడానికి పనిచేస్తున్న సంస్థల సహకారంతో ఆర్‌పిఎఫ్ అక్రమ రవాణా కార్యకలాపాలను అణచి వేయడానికి చర్యలు అమలు చేస్తున్నది.

2022-23 ఆర్థిక సంవత్సరంలో అక్రమ వ్యాపారుల నుంచి ఆర్‌పిఎఫ్ 604 మందిని రక్షించింది. అక్రమ రవాణాకు పాల్పడుతున్న 207 మందిని ఆర్‌పిఎఫ్ అరెస్టు చేసింది. మానవ అక్రమ రవాణా కార్యక్రలాపాలను గుర్తించి నిరోధించడానికి 06.05.2022న అసోసియేషన్ ఆఫ్ వాలంటరీ యాక్షన్ (నోబెల్ గ్రహీత శ్రీ కైలాష్ సత్యార్థి ఫౌండేషన్)తో ఆర్‌పిఎఫ్ ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందం కింద మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్నిఆర్‌పిఎఫ్ కు అసోసియేషన్ ఆఫ్ వాలంటరీ యాక్షన్ సమాచారం అందించడంతో పాటు మానవ వనరుల అభివృద్ధికి సహకారం అందిస్తుంది. దీనికోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 12.6 కోట్ల రూపాయలు విడుదల చేసింది.

భద్రత కోసం, తక్షణ సహాయం కోసం ప్రయాణీకులు రైల్ మదద్ పోర్టల్‌లో లేదా హెల్ప్‌లైన్ నంబర్. 139 (ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం నెంబర్ 112తో అనుసంధానించబడి) ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుల తక్షణ పరిష్కారం కోసం ఆర్‌పిఎఫ్ చర్యలు అమలు చేస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.4 లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయి. వీటి పరిష్కారానికి తగిన చర్యలు అమలు జరిగాయి. ప్రయాణీకుల భద్రతను మెరుగుపరచడానికి, భద్రతా సమస్యలను పరిష్కరించడానికి రైల్వేలు ట్విట్టర్, ఫేస్‌బుక్, కూ మొదలైన వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చింది.

ఆర్‌పిఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి సకాలంలో వేగంగా స్పందించి 2022 - 2023 ఆర్థిక సంవత్సరంలో ఆపరేషన్ జీవన్‌రక్ష కింద ప్లాట్‌ఫారమ్‌లు, రైల్వే ట్రాక్ , రైళ్లలో 873 మంది పురుషులు, 543 మంది మహిళా ప్రయాణికుల ప్రాణాలు రక్షించారు.

2022 - 2023 ఆర్థిక సంవత్సరంలో 32,337 మంది ప్రయాణికులకు చెందిన రూ. 50 కోట్ల కంటే ఎక్కువ విలువైన లగేజీని ఆర్‌పిఎఫ్ స్వాధీనం చేసుకుంది. నిర్ణీత ధృవీకరణ తర్వాత వాటిని యజమానులకు తిరిగి ఇచ్చింది. ''ఆపరేషన్ అమానత్'' కింద ప్రయాణీకులకు ఆర్‌పిఎఫ్ ఈ సేవను అందిస్తోంది.

మహిళా ప్రయాణీకుల భద్రతకు రైల్వే శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైళ్లలో మహిళలకు రక్షణ కల్పించడానికి 17.10.2020న 'మేరీ సహేలి' కార్యక్రమం ప్రారంభమైంది. దూర ప్రాంత రైళ్లలో ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలకు రక్షణ కల్పించడానికి 'మేరీ సహేలి' కార్యక్రమం ప్రారంభమైంది. మహిళా ప్రయాణికులకు భద్రత కల్పించడానికి అనేక చర్యలు అమలు జరుగుతున్నాయి. ట్రైన్ లో ఎస్కార్ట్ సౌకర్యం కల్పించడం తో పాటు 864 రైల్వే స్టేషన్లు,6646 కోచ్ లలో సిసిటీవీ సౌకర్యం కల్పించడం, మహిళలు ప్రయాణిస్తున్న అనుమతి లేకుండా ప్రయాణిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లాంటి చర్యలు అమలు జరుగుతున్నాయి.

ఆర్‌పిఎఫ్ లో పనిచేస్తున్న మొత్తం సిబ్బందిలో మహిళల శాతం 9 వరకు ఉంది. మహిళా ప్రయాణికుల భద్రత కల్పించడానికి ఆర్‌పిఎఫ్ మహిళా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణ సమయంలో పురిటి నొప్పులు వచ్చిన మహిళలకు సిబ్బంది సహాయం అందిస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 'ఆపరేషన్ మాతృశక్తి' కింద రైలులో 158 మంది మహిళలు, రైల్వే ప్రాంగణంలో 220 మంది మహిళలకు ప్రసవ సమయంలో ఆర్‌పిఎఫ్ సహాయం అందించింది.

మధ్య దళారీల బెడద నివారించడానికి ఆర్‌పిఎఫ్ బృందాలు నిరంతరం చర్యలు అమలు చేస్తున్నాయి. మధ్యదళారీలను నివారించడానికి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా చట్ట వ్యతిరేకంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసి విక్రయించిన, వినియోగించిన దాదాపు 140 మందిని ఆర్‌పిఎఫ్ అరెస్టు చేసింది.

రైల్వే ఆస్తులు కాపాడేందుకు, రైల్వే ఆస్తికి సంబంధించిన కేసుల్లో భాగంగా ఆర్‌పిఎఫ్ 9179 మంది వ్యక్తులపై చర్యలు తీసుకుంది. చోరీకి గురైన 6.3 కోట్ల రూపాయలు విలువ చేసే రైల్వే ఆస్తిని ఆర్‌పిఎఫ్ తిరిగి స్వాధీనం చేసుకుంది.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌ట్రార్డినరీ గెజిట్ ఆఫ్ ఇండియా రూ.రాలో 11.04.2019 న ప్రచురించిన నోటిఫికేషన్ నెం.1403 ద్వారా. 1582(ఇ) నార్కోటిక్స్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఔఆఖూ) చట్టం కింద కేసులు నమోదు , పరిశోధన, స్వాధీనం చేసుకోవడానికి, అరెస్టు చేయడానికి ఆర్‌పిఎఫ్ లో అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ మరియు అంతకంటే ఎక్కువ స్థాయి అధికారులకు అధికారం ఇచ్చింది. 2022 - 2023 ఆర్థిక సంవత్సరంలో 1022 మంది వ్యక్తులను అరెస్టు చేసిన ఆర్‌పిఎఫ్ 81 కోట్ల రూపాయల విలువ చేసే మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకుంది. నేరస్థులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం సాధికారత గల ఏజెన్సీలకు అప్పగించారు.

వన్యప్రాణులు మరియు జంతువుల భాగాలు అక్రమంగా రవాణా చేయడం ప్రకృతికి వ్యతిరేకంగా జరిగే నేరం. ఈ అంశాన్ని గుర్తించిన ఆర్‌పిఎఫ్ వన్యప్రాణుల అక్రమ వ్యాపారంలో పాల్గొన్న స్మగ్లర్లపై కఠినమైన చర్యలు తీసుకుంది,

ప్రభుత్వ ప్రసుతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మిక తనిఖీ

హన్మకొండ, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): .ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి వైద్య సేవలందుతున్నాయి. వైద్య సిబ్బంది ఎలా పని చేస్తున్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇచ్చే మందులు, చేసే పరీక్షలపై పూర్తి విషయాలు తెలుసుకునేందుకు స్వయంగా కలెక్టర్ ప్రభుత్వ ప్రసుతి హాస్పిటల్ నీ సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో కలియ తిరిగి రోగులకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆరా తీశారు., జనరల్ , ఐసీయూ, మెటర్నిటీ వార్డు,ఫార్మసీ , ఔట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, తదితర వాటిని ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గర్భిణీ,బాలింతలతో స్వయంగా మాట్లాడి వైద్యసేవల తీరుపై వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు. పలు వార్డులను రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా పేదలు వస్తుంటారని కావున వారికి నమ్మకమైన వైద్య సేవలను అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని పెంచాలని ఆసుపత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నే కాకుండా చుట్టూ పక్క జిల్లా ల ప్రజలు వస్తారు అని, అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. సమయపాలన ప్రతీ ఒక్కరూ పాటించాలి అని అన్నారు.

సీపీ ఎదుట మావోయిస్టు దంపతుల లొంగుబాటు

హన్మకొండ, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన మావోయిస్టు దంపతులు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు కాసరనేని రవికుమార్ అలియాస్ అజిత్, ఆలియాస్ మున్నా, ఆలియాస్ సూర్యా, అతడి భార్య మడివి సోమిడి అలియాస్ కల్పనను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఏపీలోని పల్నాడు జిల్లా మాచర్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన కాసరనేని రవికుమార్ భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివ

మన్ కీ బాత్ పూర్తిగా రాజకీయ రహితమైనది అలాగే మన నాగరిక తత్వానికి ప్రతిబింబం అని తెలిపిన ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ సమక్షంలో మన్ కీ బాత్ ఏ100పై ఒక రోజు జాతీయ సదస్సును ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంకర్ ఈరోజు ప్రారంభించారు. భారతదేశం అంతటా 100 కోట్ల మందికి పైగా ప్రజలకు చేరువైన ప్రధానమంత్రి నెలవారీ రేడియో ప్రసారాల నిరంతర విజయానికి గుర్తుగా ఈ కాన్క్లేవ్ నిర్వహించబడింది.

ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ శ్రీ ధంకర్ మాట్లాడుతూ.." 2014 ఒక యుగపు పరిణామం. ఇది భారతదేశాన్ని ప్రగతి పథంలో మరియు తిరుగులేని ఎదుగుదల బాటలో తీసుకెళ్తున్న విధిని నిర్దేశించింది. సంకీర్ణ ప్రభుత్వాన్ని అభివృద్ధికి బ్రేక్‌గా పేర్కొంటూ శ్రీ ధంకర్ "2014లో 30 సంవత్సరాల విరామం తర్వాత, భారతదేశం ఒకే పార్టీ మెజారిటీ ప్రభుత్వం రూపంలో పార్లమెంటులో రాజకీయ సుస్థిరతను పొందింది" అని తెలిపారు. 2014లో మన్ కీ బాత్ రూపంలో ప్రజలతో వ్యక్తిగత సంభాషణలో ప్రధాని తన ప్రయోగాన్ని ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయోగం కారణంగా కమ్యూనికేషన్ మాధ్యమం అయిన రేడియో మరోసారి తెరపైకి తెచ్చిందని తెలిపారు.

నెలవారీ ప్రసారాలు పూర్తిగా రాజకీయాలకు అతీతంగా ఉన్నాయని ఉపరాష్ట్రపతి ప్రశంసించారు మరియు 100 ఎపిసోడ్‌లు సాధించినందుకు ప్రశంసించారు. మన్ కీ బాత్ మన నాగరిక తత్వానికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం జరిగిన సెషన్ల గురించి ఆయన మాట్లాడుతూ, నారీ శక్తికి ఇది సరైన సమయమని, మహిళలు అఖండ విజయాల రంగాల్లోకి ప్రవేశిస్తున్నారని, మన రాష్ట్రపతి అపారమైన ప్రతిభావంతులైన గిరిజన మహిళ అని ఉదాహరణగా చెప్పారు. సాంస్కృతికంగా సంపన్నమైన దేశం తన స్వంత నమకారాన్ని మరచిపోయిందని మరియు ఆ స్ఫూర్తిని పునరుద్ధరించడంలో ప్రధానమంత్రి తన మన్ కీ బాత్ ద్వారా అందించిన సహకారం గుర్తించదగినదని ఆయన అన్నారు.

2047లో భారతదేశం స్వాతంత్ర్యం పొంది 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ ధంకర్ భారతదేశం గురించి మాట్లాడారు. భారత్ఏ100 దృఢమైన పునాదులు మరియు దేశం ఎలా ఉండాలనేది మన్‌కీబాత్ఏ100 ద్వారా బలంగా వేయబడిందని అన్నారు. దేశంలో ప్రతికూలతను సాధారణంగా తగ్గించి, ఆల్ రౌండ్ పాజిటివ్ సెంటిమెంటాలిటీని పెంచడానికి ఈ కార్యక్రమం కారణమైందన్నారు. ఇంతకుముందు దేశం ఆశలు కోల్పోయి, ప్రపంచ వ్యాప్తంగా మన ప్రతిష్ఠ తగ్గిపోయిందని కానీ ఇప్పుడు భారత్ అగ్రస్థానంలో ఉందని ఆయన అన్నారు.

"మన్ కీ బాత్ చాలా తక్కువ సమయంలో స్థానిక కళాకారులు, ప్రతిభ మరియు నైపుణ్యాలను ప్రమోట్ చేసింది. కులం, మతం, వర్గాల వారీగా విభజించబడిన దేశంలో ప్రతిభను ఉపయోగించుకోలేని వైవిధ్యం యొక్క పుష్పగుచ్ఛం ఇది అని తెలిపారు ఇది జనతా కర్ఫ్యూ సమయంలో ఉదహరించబడిన సామూహిక ఉద్యమానికి నాంది అని చెప్పారు. ఈ కార్యక్రమం మన ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది, ఎదురుచూసేలా వారిని ప్రేరేపిస్తుంది అని శ్రీ ధంకర్ అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ తన ప్రసంగంలో మన్ కీ బాత్ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే అంశం చుట్టూ అల్లుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలోని సామాన్య ప్రజల విజయాలను హైలైట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందేశం కోసం ఎంచుకున్న మాధ్యమం రేడియో మాస్ కమ్యూనికేషన్ యొక్క అసలు మాధ్యమం అని తెలిపారు.

మన్ కీ బాత్ వివిధ ఎడిషన్లలో ప్రస్తావించబడిన 106 మంది ప్రముఖులను మంత్రి ప్రశంసించారు. ఇప్పటివరకు ప్రసారమైన 99 ఎపిసోడ్‌లలో 700 మందికి పైగా వ్యక్తులు మరియు సంస్థల విజయాలు ప్రస్తావనకు వచ్చాయన్నారు. అథ్లెట్లను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఖేలో ఇండియాను ప్రారంభించగా, మన్ కీ బాత్ వారి విజయాలను దేశంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్లడం ద్వారా వారి ప్రేరణ కోసం శక్తి గుణకం వలె పనిచేసిందన్నారు.

మన్ కీ బాత్ ప్రవర్తనను ప్రభావితం చేసే ఒక మెకానిజమ్‌గా మారిందని ఐఐఎంరోహ్‌తక్ ఇటీవలి నిర్వహించిన సర్వేలో వెల్లడయింది. ఈ సందర్భంగా ఆయన ఒక ఉదాహరణను ఉటంకించారు. మరణానంతరం తమ పసికందుల అవయవాలను దానం చేసిన దంపతులను ప్రధాని ప్రశంసించినప్పుడు, ప్రతి కుటుంబంలో అవయవ దానం సందేశం హృదయపూర్వకంగా స్వీకరించబడిందని మంత్రి గుర్తు చేసుకున్నారు.

ప్రధానమంత్రి విదేశాలను సందర్శించినప్పుడు, దేశంలోని అతిచిన్న ప్రాంతాల నుండి బహుమతులు తీసుకువెళ్లి, ఆతిథ్య దేశం నుండి వచ్చిన ప్రముఖులకు వాటిని అందజేస్తారని, తద్వారా భారతదేశం యొక్క మూలల నుండి గుర్తింపులు మరియు చిహ్నాలను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని శ్రీ ఠాకూర్ ప్రేక్షకులకు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక సర్వేలు ప్రధాని మోదీని ప్రపంచ నాయకులలో ప్రముఖ ఫేవరెట్‌గా గుర్తించడం మన్ కీ బాత్ యొక్క ప్రభావవంతమైన పరిధికి నిదర్శనమని ఆయన అన్నారు.

యాపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవలి భారత పర్యటనను ఉటంకిస్తూ, ప్రపంచంలోని అవరోధాల మధ్యప్రపంచం భారతదేశం మరియు దాని ఆర్థిక వ్యవస్థను ఆశాకిరణంగా చూస్తుందని మంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి తన రేడియో ప్రసారానికి సంబంధించిన ఇన్‌పుట్‌లను భారతదేశ ప్రజల నుండి కోరుతున్నారు. మన్ కీ బాత్ మొదటి 15 ఎపిసోడ్‌లకే 61 వేల ఇన్‌పుట్‌లు వచ్చాయని మంత్రి తెలియజేశారు. 2017లో వివిధ భాషల్లో ప్రధానమంత్రి ప్రసంగాన్ని అనువదించడం ద్వారా కార్యక్రమ పరిధి విస్తరించిందన్నారు.

ఐడబ్ల్యూ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర తన ప్రారంభ ఉపన్యాసంలో కార్యక్రమానికి హాజరైన 106 మంది సాధకులు సామాజిక మార్పుకు దారితీసే సమాజ భాగస్వామ్యానికి సంబంధించిన ప్రధానమంత్రి దృక్పథానికి ప్రతిబింబమని అన్నారు. ప్రజలను ప్రేరేపించడం మరియు సాధికారత కల్పించడం ద్వారా విపరీతమైన సామాజిక ప్రభావాన్ని కలిగి ఉన్న మన్ కీ బాత్‌గా ఆయన ఘనత పొందారు. ఆల్ ఇండియా రేడియో చరిత్రలో మన్ కీ బాత్ అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమంగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీ జగదీప్ ధన్‌కర్ భార్య డాక్టర్ సుదేష్ ధన్‌కర్, ప్రసార భారతి సీఈవో శ్రీ గౌరవ్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి రెండు పుస్తకాలను విడుదల చేశారు. అందులో మొదటిది, 'మన్ కీ బాత్ఏ100'పై కాఫీ టేబుల్ బుక్ 'మన్ కీ బాత్' ప్రయాణం మరియు ప్రధాన మంత్రి మరియు పౌరుల మధ్య ప్రత్యక్ష సంభాషణలో కొత్త యుగానికి ఈ కార్యక్రమం ఎలా కారణమైందో హైలైట్ చేస్తుంది. ప్రసార భారతి మాజీ సీఈఓ అయిన శ్రీ, ఎన్.ఎస్. వెంపటి రచించిన రెండవ పుస్తకం 'కలెక్టివ్ స్పిరిట్, కాంక్రీట్ యాక్షన్' సామాజిక, ఆర్థిక, పర్యావరణ, సాంస్కృతిక, ఆరోగ్యం మరియు ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంతో పిఎం మోదీ సంభాషణల్లో ఆకర్షణీయమైన కోణాలను డాక్యుమెంట్ చేసింది.

జగన్ ప్రభుత్వం మైనారిటీలను మోసం చేసింది

- మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: చంద్రబాబు

పల్నాడు జిల్లా ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు బుధవారం పల్నాడు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేత సుభాని అకాల మరణానికి సంతాపం తెలుపుతూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి మసీదుకు రిజిస్ట్రేషన్ చేయించాలని, కరెంట్ బిల్లులో సబ్సిడీ ఇవ్వాలనే విషయాన్ని తప్పకుండా పరిశీలనలోకి తీసుకొని హామీ నెరవేరుస్తానన్నారు. మైనారిటీలతో ప్రత్యేక సమావేశం చేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం మైనారిటీలను మోసం చేసిందని విమర్శించారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ టీడీపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ పెట్టిన ఘనత తమదేనని చంద్రబాబు అన్నారు. దుల్హన్ పథకం అమలు చేశామని, దీనిపై వైసీపీ నిబంధనలు పెట్టి.. దుల్హన్ పథకాన్ని నాశనం చేసిందన్నారు. రంజాన్ తోఫా ఇచ్చి పేద ముస్లింల ఇంట టీడీపీ వెలుగులు నింపామన్నారు. ఇప్పుడు ముస్లింలకు ఇవ్వాల్సిన పథకాలకు వైసీపీ తిలోదకాలు ఇచ్చిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నోరు తెరిస్తే అబద్ధాలు చెప్పడం పరిపాటయిందన్నారు. జగన్ అధికారంలోకి రాగానే సాక్షి పేపర్‌కు రూ. 1000 కోట్ల యాడ్స్ ఇచ్చారని ఆరోపించారు. గతంలో మసీదులు, ఈద్గాలు, మౌళనాలకు జీతాలు ఇచ్చామన్నారు. ఈ ప్రభుత్వం మైనారిటీ సోదరులపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని.. చూస్తూ ఊరుకోమని చంద్రబాబు హెచ్చరించారు. ముస్లిం మైనారిటీలకు తన ప్రాణం అడ్డుపెట్టి కాపాడుతానన్నారు. జగన్ పోలీసులతో కేసులు పెట్టి పరిపాలన చేయాలని చూస్తున్నారని.. న్యాయస్థానాలు ఉన్నాయి కాబట్టి ఏపీలో టీడీపీ కార్యకర్తలు ప్రజలు బ్రతుకుతున్నారన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా.. ఇంకా నిర్దోషిని అని అనడం విడ్డురంగా ఉందని చంద్రబాబు అన్నారు. మైనారిటీ యువతులు, మహిళలు, బాలికలు వైసీపీ వారి చేతులలో బలైపోయారని.. ఇన్ని రకాలుగా హత్యలు, మానభంగాలు చేస్తున్నా.. సీఎం చోద్యం చూస్తూ కూర్చున్నారని మండిపడ్డారు. నంద్యాలలో మైనారిటీ కుటుంబ సభ్యులు నలుగురు మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుందని, అంగన్‌వాడి వర్కర్ ఒంటరి మహిళను ఇబ్బందులు పెట్టి రాజద్రోహం కేసులు పెట్టారని, గురజాల, మాచర్లలో వంద కుటుంబాలు రక్షణ లేక గ్రామం వదలి వెళ్లిపోయారని అన్నారు. ఇసుక దందాపై పోరాటం చేస్తున్న కొమ్మలాపాటిపై అక్రమ కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్, ఓల్డ్ సిటీలో మతకలహాలు లేకుండా చేసిన ఘనత టీడీపీదేనన్నారు. ముస్లిం మైనారిటీలపై దాడులు చేసిన వారిపై ప్రత్యేక చట్టం తీసుకువచ్చి.. కఠిన చర్యలు ఉండేవిధంగా చేస్తానన్నారు. టీడీపీ హయాంలో మైనరిటీలను రాజకీయంగా అభివృద్ధి చేశామని.. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కావాలని పోరాటం చేశామన్నారు. ముస్లింలకు సబ్ ప్లాన్ అమలు చేసే బాధ్యత తనదని చంద్రబాబు హామీ ఇచ్చారు.

సంకల్పం ఉంటె ఏదైనా సాధించవచ్చు

మెదక్, ఏప్రిల్ 27:: (నేటినిజం ప్రతినిధి):కఠోర దీక్షతో దివి నుండి భువికి గంగను రప్పించి సంకల్పం ఉంటె ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహనీయుడు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కొనియాడారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బి.సి. అభివృధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.సి.నాయకులతో కలిసి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆనాడు భగీరథుడు చేసిన ప్రయత్నాలవల్లే మనమీనాడు పవిత్ర గంగాజలంతో పునీతులమవుతున్నామని అన్నారు. గంగను భువికి తీసుకురాకుంటే మన పరిస్థితి ఏ విధంగా ఉండేదోనని, గంగను తీసుకురావడం ద్వారా చక్కటి పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. మూడవ ప్రపంచ యుద్ధమే వస్తే అది నీటి సమస్య గురించే ఉంటుందని అన్నారు. మన రాష్ట్రంలో మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలమట్టాలు పెరిగాయని, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటిని అందిస్తున్నామని అన్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులుండే అవకాశాలున్నాయని, ప్రతి ఒక్కరికి నీటిని సమానంగా అందించాలంటే పొదుపుగా వాడడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఇట్టి విషయంపై ప్రజలలో చర్చ జరగాలని,వివిధ సంఘాలలో, పిల్లలలో చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. విజ్ఞానం నముపార్జించినవాడు ఏదైనా సాధించవచ్చని, ఇందుకు చదువు ఒక్కటే మార్గమని కలెక్టర్ అన్నారు. మనం కూడా ఏదైనా సాధించాలనే సంకల్పంతో ఘట్టిగా ప్రయత్నించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బడుగు,బలహీన వర్గాలకు చెందిన పిల్లల ను ఉన్నతంగా తీర్చిదిద్దుటకు గురుకులాలు, పాఠశాలలు, వసతి గృహా సౌకర్యం కల్పిస్తూ ఉచిత విద్య అందిస్తున్నదని, విద్యార్థిని,విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి బాగా చదివి దేశం గర్వపడే విధంగా డాక్టర్లు,ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా భగీరథుని అకుంఠిత దీక్ష, పట్టుదలను మార్గదర్శకంగా తీసుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దత్తు సాగర్, జిల్లా అధ్యక్షులు సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ సాగర్, బి.సి. సంఘం అధ్యక్షులు మెట్టు గంగారాం, రవీందర్ సాగర్, సాయిలు, మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, సహాయ బి.సి.అభివృద్ధి అధికారి నాగరాజు గౌడ్, కార్యాలయ సిబంది, సగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతో పాటు ఫలసాయంతో సంపద పెంచాలనే లక్ష్యంతో 9వ విడత హరితహారం

మెదక్, ఏప్రిల్ 27:: (నేటినిజం ప్రతినిధి):పచ్చదనంతో పాటు ఫలసాయంతో సంపద పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 9వ విడత హరిత హారంలో సంపద వనాల పేరిట నీటిపారుదల భూముల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టనున్నదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఉపాధి హామీ పథకం, ఒడిఎఫ్ ప్లస్ స్వచ్ఛ సర్వేక్షన్ , హరిత హారం, పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిపారుదల ఉన్న చెరువులు, కాలువల వెంట బ్లాక్ ప్లాంటేషన్ చేయాలని నిర్ణయించిందని, మన జిల్లాలో 2,600 చెరువులు తినిటబీటఎనీ బజీఎఎజీనిటతినిఇష్టతి 17 532. 4 కిలో మీటర్ల మేర ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని 3 ఎకరాల నుండి 30 ఎకరాల పైగా ఎఫ్.టి.ఎల్. ఉన్న చెరువు ప్రాంతాలను గుర్తించి బ్లాక్ ప్లాంటేషన్ చేయుటకు ఆ ప్రాంతం అనువుగా ఉన్నదా, అభివృద్ధి పరచాలా, భూసారా పరీక్షలు నిర్వహించి ఏ మొక్కలు పెంపకానికి అనువుగా ఉంటాయి, ఎన్ని వరుసలలో మొక్కలు నాటవచ్చు , వాటి నిర్వహణ మొక్కలకు నీరు అందించడానికి ఉన్న వనరులు ఏమిటి తదితర విషయాలను ఎంపిడిఓ, ఎంపిఓ ,నీటిపారుదల, ఎపిఎం ల బృందం క్షేత్ర స్థాయిలో ప్రతి చెరువును పరిశీలించి, అధ్యాయనం చేసి డి.పి.ఆర్.(డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) రూపొందించాలని సూచించారు. పెద్ద మొక్కలు నాటేలా ప్రతి గ్రామ పంచాయతీలో అవసరమైన మొక్కలు సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మునిసిపాలిటీలలో అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ సు డి.ఫై.ఆర్. రూపొందించాలని మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. ఇందుకు సంబంధించి శుక్రవారం నుండే క్షేత్రస్థాయిలో పర్యటించి 17 కాలమ్స్ ప్రొఫార్మాలో నివేదికలు అందజేయాలని, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.పల్లె, పట్టణ ప్రగతిని సమీక్షిస్తూ ప్రతి వైకుంఠధామం వినియోగంలో ఉండేలా అవసరమైన వాటికి విద్యుత్, నీటి సరఫరాకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద ప్రతి గ్రామ పంచాయతిలో అధిక పనులు గుర్తించి రోజు 150 మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పిస్తూ కూలీ 272 రూపాయలకు తగ్గకుండా వచ్చేలా చూడాలన్నారు. మిగిలిపోయిన 12 గ్రామా పంచాయతీలలో కూడా వెంటనే తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలన్నారు. మునిసిపాలిటీలలో కూడా టెండరు రాణి దగ్గర నామినేషన్ పద్ధతిలో వెంటనే పనులు చేపట్టాలన్నారు. నర్సరీలలో మొక్కల జర్మినేషన్ బాగుందని, పెద్ద మొక్కలు సిద్ధం ఉంచుకోవాలని, వచ్చే సంవత్సరానికి ప్లాంటేషన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ ఫేస్ -2 అవార్డు లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీ అవార్డు పొందే విధంగా ఘనవ్యర్థాలు, ద్రవ వ్యర్థాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, బహిరంగ ప్రదేశాలు శుభ్రంగా ఉంచడం, పెయింటింగ్, గోడ పత్రికల ద్వారా సుస్థిర లక్ష్యాలు సాధించిన వివరాల సమాచారం ప్రజలకు చేరవేయడం ద్వారా ఆదర్శ పంచాయతీగా ఉన్న గ్రామ పంచాయతీలు సెల్ఫ్ అసెస్మెంట్ చేసుకొని ఈ నెల 30 లోగా అప్ లో వివరాలు పొందు పరచాలని అన్నారు. ఒక్కో మండలం నుండి 15 ఉత్తమ గ్రామపంచాయతీల వివరాలను అవార్డుకై ప్రతిపాదనలు పంపాలన్నారు. అమ్రిత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా జూన్ నాటికి జిల్లాలో ఎకరాలోపు గుర్తించిన చెరువులను పూడిక తీసి ఎక్కువ నీరు నిలువ ఉండే విధంగా పునరుద్ధరించి, బలోపేతం చేసి వాటి వివరాలను ఐఎంఎంఓ అప్ లో అప్ లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్, జెడ్పి సీఈఓ శైలేష్, నీటిపారుదల ఈఈ శ్రీనివాస్ రావు, డీఎఫ్ ఓ రవి ప్రసాద్, డిపిఓ సాయిబాబ, మునిసిపల్ కమిషనర్లు మోహన్, వెంకట గోపాల్, ఉమాదేవి, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎపిఓ లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

బిబిపేట్ మండలంలో వరుసగా ఆరు రోజులు దొంగతనాలు

కామారెడ్డి, ఏప్రిల్ 27: (నేటినిజం (ప్రతినిధి): బీబీపేట్ మండల్ కేంద్రంలో వరుసగా ఆరు రోజులు మూడేళ్లలో దొంగతనాలు జరిగాయని బాధితులు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపారు. వర్క దొంగతనాలు బట్టి జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా డిఎస్పి గారి ఆధ్వర్యంలో బిక్నూర్ సిఐ తిరుపతయ్య మరియు బి పెట్ ఎస్సై సాయికుమార్ పోలీస్ ప్రత్యేక బృందాలను వేసుకొని సాంకేతిక మరియు ఇతర పరిజ్ఞానం తో అనుమానంగా ఉన్న వారిని పట్టుకొని విచారణ జరుపగా సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం రుద్రారం గ్రామంలోని అతని బావ కిష్టయ్య గారి ఇంట్లో తలదాచుకున్నాడని అక్కడికి వెళ్లి అతని పట్టుకున్నారు. అతని విచారించగా బిబిపేట్ లో మూడేళ్లలో మరియు జనగాం పాత కేసులో కూడా ఉన్నానని ఒప్పుకున్నాడు. దోచుకున్న దానిలో కొంత తన సొంత ఖర్చుకు ఉపయోగించుకున్నారని మిగిలినది 28.5 తులాల బంగారం తన దగ్గర దొరికిందని పోలీసులు చెప్పారు. నేడేస్తున్న వివరాలు బెంగాలీ బిక్షపతి మరియు చిక్కుడు కృష్ణ తండ్రి దుర్గయ్య మరియు హనుమంతు ఇతని వయసు 34 సంవత్సరాలు కులం ముదిరాజు వృత్తి ఎలక్ట్రిషన్ గ్రామం లింగంపేట్ మండల్ తోగుట డిస్టిక్ సిద్దిపేట్ పూర్తి వివరాలు ఆరా తీయగా అతను 18 సంవత్సరాల నుండి ఉమ్మడి జిల్లా నిజాంబాద్ కామారెడ్డి వెదక్ ఒకటిన్నర సంవత్సరం కింద దొంగతనాలు చేసి కరీంనగర్ జైలు శిక్ష అనుభవించి కూడా వచ్చాడని పోలీసులు చెప్పారు. ఇతను ఇంటికి తాళం ఉన్న ఇళ్లల్లో రెండు మూడు రోజులు ఉంటే అటువంటి ఇల్లు తాళం పగలగొట్టి దొంగతనం చేసి పక్క రాష్ట్రాలకు వెళ్లి జల్సా చేస్తాడని చెప్పారు. పోలీసులు ప్రజలకు సూచనలు చెప్పడం జరిగింది ఈ గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు గాని కనబడ్డచో వందకు డయల్ చేయమని చెప్పారు అదేవిధంగా సిసి సీసీ కెమెరాలనును కూడాళి6:11 ఖఓ, 4/27/2023రి ఐజీఎజీతీవటటఎ: మీ గ్రామాలలో మేము వీధుల్లో పెటుకోవాలని సూచించారు. ఇట్టి కేసుల్లో చేయించడంలో కామారెడ్డి జిల్లా ఎస్పీ సురేష్ మరియు పెగ్నూర్ సిఐ తిరుపతయ్య మరియు కామారెడ్డి రూలర్ సిఐ శ్రీనివాస్ సిసిఎస్ శ్రీని వాస్ మరియు పోలీసులు కామారెడ్డి జిల్లా ఎస్పీని అభినందించడం జరిగింది.

జీల్లాల్లో బ్లాక్ ప్లాంటేషన్ కోసం మైక్రో ప్లాన్‌ను సిద్ధం చేయండి

- ఎనిమిది జిల్లా అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్, ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్‌కేఆర్ భవన్‌లో నీటి పారుదల భూములపై ప్లాంటేషన్‌పై బుదవారం వర్క్ షాప్ జరిగింది. జోగులాంబ గద్వాల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, నాగర్‌కర్నూల్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జిల్లా అటవీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ఈ వర్క్ షాప్‌కు హాజరయ్యారు. వర్క్ షాప్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రసంగిస్తూ, తెలంగాణకు హరితహారం కార్యక్రమం క్షీణించిన అడవులను పునరుద్ధరించడమే కాకుండా, స్మగ్లింగ్, ఆక్రమణలు, అగ్నిప్రమాదం నుండి అడవులను రక్షించడంలో కూడా సహాయపడిందని అన్నారు. రాష్ట్రంలో పచ్చదనం కూడా 7.7 శాతం పెరిగింది. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో కూడా పచ్చదనంలో గుర్తించదగిన మార్పు కనిపిస్తోందని సి.ఎస్ తెలిపారు. ఖ్యమంత్రి ఆదేశాల మేరకు గతేడాది నుంచి సాగునీటి భూముల్లో తోటల పెంపకం చేపట్టారు. తోటల పెంపకాన్ని చేపట్టడానికి సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి జిల్లా స్థాయి బృందాలు సంయుక్త క్షేత్ర సందర్శనలు నిర్వహించి కొన్ని స్థలాలను పరిశీలించారు. ఎనిమిది జిల్లాల బృందాలు బ్లాక్ మరియు లీనియర్ ప్లాంటేషన్లను చేపట్టేందుకు డ్రాఫ్ట్ మోడల్ యాక్షన్ ప్లాన్‌ను సూచించాయి, దీనిని వర్క్ షాప్‌లో ప్రదర్శించారు. జిల్లాల్లో బ్లాక్ ప్లాంటేషన్ కోసం మైక్రో ప్లాన్‌ను సిద్ధం చేయాలని ఎనిమిది జిల్లా అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. కెనాల్ బండ్ ప్లాంటేషన్‌కు భారీ అవకాశాలు న్నప్పటికీ బ్లాక్ ప్లాంటేషన్‌లో పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా పంచాయతీలకు ఆదాయం నమకూరేలా వాణిజ్యపరంగా లాభదాయకమైన, ఫలసాయం అందించే ప్రణాళికలు చేపట్టాలని ఆమె తెలియజేశారు. వెదురు వంటి జాతులను మొక్కల పెంపకానికి ప్రోత్సహించాలని ఆమె సూచించారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి నందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు వర్క్ షాప్‌లో పాల్గొన్నారు.

జహీరాబాద్ పార్లమెంటు ప్రవాస్ యోజన కార్యక్రమం

కామారెడ్డి, ఏప్రిల్ 27: (నేటినిజం (ప్రతినిధి): జహీరాబాద్ పార్లమెంటు ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, డైరీ మంత్రివర్యులు శ్రీ పరుషోత్తం రూపాల నిన్న రాత్రి కామారెడ్డి చేరుకుని బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఇంట్లో బస చేశారు. ఉదయం 9 గంటలకు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఇంట్లో అల్పాహారం చేసిన అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రం లోని అయ్యప్ప గుడి, కన్యకా పరమేశ్వరి గుడిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులు, జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అన

పిల్లల ప్రయోజనార్థం ప్రభుత్వ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లు

హైదరాబాద్ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రైవేటు స్కీమ్స్ సంగతి ఎలా ఉన్నా.. పిల్లల ప్రయోజనార్థం ప్రభుత్వ పలు ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్‌ను అందిస్తోంది. ఈ ప్రభుత్వ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ చాలానే అందుబాటులో ఉన్నాయి. మరి వాటిలో ఏ స్కీమ్ ఉత్తమం?. పిల్లలకు మెరుగైన భవిష్యత్ కోసం దేనిని ఎంపిక చేసుకోవాలి? అనే సందేహాలు చాలామంది తల్లిదండ్రులకు ఉంటాయి. అయితే పెట్టుబడి లక్ష్యం పన్ను వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని తగిన స్కీమ్‌ను ఎంపిక చేసుకోవడం ఉత్తమం. మరి మెరుగైన స్కీమ్ కోసం అన్వేషించే తల్లిదండ్రులకు ఈ కింద స్కీమ్‌ల సమాచారం ఉపయోగపడే అవకాశాలున్నాయి. పథకాల వివరాలు మీరూ తెలుసుకోండి.

సుకన్య సమృద్ధి యోజన

ఆడపిల్లల చదువు, పెళ్లి వ్యయాల నిమిత్తం తల్లిదండ్రులను సేవింగ్స్ విషయంలో ప్రోత్సహించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం అధిక వడ్డీ రేటు అందించడంతోపాటు పన్ను ప్రయోజనాలను కూడా కల్పిస్తోంది.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)..

పీపీఎఫ్ (ఖఖఈ) దీర్ఘకాల పెట్టుబడి ఆప్షన్. ఇది సురక్షితమైన పెట్టుబడి, అధిక వడ్డీ రేటును కూడా అందిస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లల పేరిట పీపీఎఫ్ ఖాతాను ఓపెన్ చేయవచ్చు. ఈ ద్వారా పొందే ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఏడాదికి రూ.1.5 లక్షల వరకు సేవ్ చేయవచ్చు. తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా కనీసం రూ.500తో ఇన్వెస్ట్మెంట్ మొదలుపెట్టొచ్చు. ఉదాహరణకు పిల్లల విద్య కోసం 15 ఏళ్లలో రూ.25 లక్షలు కావాలనుకుంటే ఏడాదికి రూ.1 లక్ష వరకు సేవ్ చేయాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ (ఎన్ఎస్‌సీ)..

ఎన్ఎస్‌సీ (ఔఅ) ఒక ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్. ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు ఫిక్స్‌డ్‌గా ఉంటుంది. ఐదేళ్ల లాక్-ఇన్ పిరియడ్‌లో ఇదే వడ్డీ వర్తిస్తుంది. ఈ స్కీమ్‌లో ఆర్జించే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. అయితే ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద ఇన్వెస్టర్లు పన్ను మినహాయింపును పొందే వెసులుబాటు ఉంటుంది.

ఈక్విటీ-లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్ఎస్ఎస్)...

ఈఎల్ఎస్ఎస్ ఇదొక మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్. 3 ఏళ్ల లాక్-ఇన్ పిరియడ్‌తో ఈ స్కీమ్ అందుబాటులో ఉంటుంది. అధిక రిటర్నులు పొందే అవకాశం ఉంది. సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనాలు కూడా పొందొచ్చు. ఈ స్కీమ్‌లో మంచి లాభాలే కాకుండా ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా పొందే వెసులుబాటు ఉంటుంది.

కిసాన్ వికాస్ పాత్ర

కిసాన్ వికాస్ పాత్ర ఇది ఒక ఫిక్స్‌డ్-ఇన్‌కమ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్. 124 నెలల ఫిక్స్‌డ్ కాలపరిమితి తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ రెట్టింపు అవుతుంది. దీనిపై ఆర్జించే వడ్డీపై ట్యాక్స్ వర్తిస్తుంది. అయితే ఎలాంటి పన్ను మినహాయింపు ఉండదు.

సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్

సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్ అనేది సీనియర్ సిటిజన్ల కోసం ఉద్దేశించిన ఒక సేవింగ్స్ స్కీమ్. ఈ స్కీమ్‌లో అధిక వడ్డీ రేట్లు, పన్ను ప్రయోజనాలు లభిస్తాయి. పిల్లల తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్లు అయితే తమ పిల్లల తరపున ఈ స్కీమ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయవచ్చు.

మొత్తంగా ప్రతీ ప్రభుత్వ స్కీమ్‌కు వేర్వేరు ప్రయోజనాలు ఉంటాయి. పెట్టుబడికి ముందు అర్హత, అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. పెట్టుబడి పెట్టేముందు పాలసీ అడ్వైజర్లను కన్సల్ట్ అవ్వడం మంచిదని చెబుతున్నారు.

కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

-ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించాలి

-జనాభా గణనలో బీసీలకు దేశవ్యాప్తంగా ఉద్యమానికి రాజ్యసభ సబ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు

గుంటూరు ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పార్లమెంటులో బిసి బిల్లు పెట్టి చట్టసభల్లో బిసి లకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించాలని డిమాండ్ దేశవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సబ్యులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. బుధవారం గుంటూరులో వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ యువత అధ్యక్షులు గూడూరు నాని అధ్యక్షత వహించారు. 5 వేలకు పైగా హాజరైన ఈ సదస్సులో స్థానిక శాసనసభ్యులు ముస్తఫా, ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ జేఏసి చైర్మన్ నీల వెంకటేష్ ,ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారంలో వాటా కోసం జరిగే ఈ మహాధర్మా పోరాటంలో బీసీలందరూ పార్టీలకతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇక ముందు జరిగే బీసీల ఉద్యమం రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుతుందన్నారు. బీసీల పేరు మీద ఏ సభ పెట్టిన, ఉద్యమం జరిగిన చట్టసభలలో రిజర్వేషన్ పెట్టాలనే లక్ష్యంగా సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా గణనలో బీసీలకు కులగలను చేపట్టాలని, పంచాయతీల సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 52 శాతం పెంచాలని, రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని మొదలగు 15 డిమాండ్లను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో గూడూరు నాని, లాక వెంకట్రావు, నీల వెంకటేష్, అంగిరేకుల వరప్రసాద్, సి రాజేందర్, జి అనంతయ్య, మల్లికార్జున రావు, విజయలక్ష్మి, పాల్గొన్నారు

మే 31న సిద్దేశ్వర అలుగు ప్రజా జాగరణ దీక్ష.. బొజ్జా దశరథరామిరెడ్డి

అమరావతి, ఏప్రిల్ 27:చట్టబద్ధ నీటి హక్కులకై రాయలసీమలో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన ఏడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకుందామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం అనుమతించిన రాయలసీమ ప్రాజెక్టులైన తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల అనుమతులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తే, సిద్దేశ్వరం అలుగు ఉద్యమ స్ఫూర్తితో రాయలసీమ సాగునీటి సాధన సమితి తిరిగి అనుమతులు సాధించిన విషయాన్ని దశరథరామిరెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీశైలం రిజర్వాయర్ కనీస నీటిమట్టం 854 అడుగులు ఉండేలాగా రూల్ కర్వ్ ను సిద్దేశ్వరం ప్రజా అలుగు శంకుస్థాపన స్ఫూర్తితో సాధించామని ఆయన పేర్కొన్నారు.

ఉద్యమాలతో సాధించిన హక్కుల అమలు పట్ల నిర్లక్ష్యంగా ఉన్న పాలకుల, వాటి అమలుకు పట్టుపట్టని ప్రతిపక్ష రాజకీయ పార్టీల వైఖరిని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ రాజకీయ పార్టీల వైఖరిని ఎండగడుతూ, మన హక్కుల అమలుకు సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన స్ఫూర్తితో రాయలసీమ సమాజం సిద్ధమవుదామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన ఏడవ వార్షికోత్సవం సందర్భంగా మే 31న సాయంత్రం 7గంటల నుండి జూన్ 1 ఉదయం 10 గంటల వరకు నిర్వహించే సిద్దేశ్వరం అలుగు ప్రజా జాగరణ దీక్షను విజయవంతం చేయాలని రాయలసీమ ప్రజానీకాన్ని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, సౌదాగర్ ఖాసిం మియా, నిట్టూరు సుధాకర్ రావు, రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

ఈడీపై కవిత పిటిషన్.. ధర్మాసనానికి మెన్షన్ చేసిన కపిల్ సిబల్...

న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఈడీపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను త్వరగా విచారణ చేపట్టాలని జస్టిస్ రస్తోగి ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మెన్షన్ చేశారు. మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ చేయొచ్చా అనే అంశాన్ని సవాల్ చేస్తూ గతంలో కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వచ్చే సోమవారం కవిత పిటిషన్ విచారించాలని ధర్మాసనానికి కపిల్ సిబల్ విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనను పరిశీలిస్తామని జస్టిస్ రస్తోగి ధర్మాసనం తెలిపింది. ఈడీపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో గత నెలలో విచారణ జరిగింది. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది. మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ జరిపే విషయంలో గతంలో దాఖలు చేసిన నళినీ చిదంబరం పిటిషన్‌కు సుప్రీంకోర్టు ట్యాగ్ చేసింది. కవిత తన పిటిషన్‌లో సరికొత్త అభ్యర్థన చేశారు. మద్యం పాలసీ కేసు విచారణ కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, విక్రమ్ చౌధురి కవిత తరఫున వాదనలు వినిపించారు. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఒక మహిళగా తనకు ఉన్న హక్కులను ఈడీ కాలరాస్తోందంటూ సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ తనకు పీఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్ 50 ప్రకారం జారీచేసిన నోటీసులు సీఆర్‌పీసీ సెక్షన్ 160కి విరుద్ధంగా ఉన్నాయని, వాంగ్మూలం నమోదు చేసేప్పుడు న్యాయవాది సమక్షంలో వీడియో చిత్రీకరణకు ఉత్తర్వులు జారీ చేయాలని కవిత ఆ పిటిషన్‌లో కోరారు. తన ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, జారీ చేసిన జప్తు నోటీసులను రద్దు చేయడంతో పాటు.. ఫోన్‌ను సీజ్ చేయడం చెల్లదని ఆదేశాలు ఇవ్వాలని, ఈ పిటిషన్‌ను నళినీ చిదంబరం వర్సెస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుకు జత చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎం.త్రివేదిల ధర్మాసనం విచారణకు స్వీకరించింది. తొలుత శుక్రవారం విచారణ జరుపుతామని చెప్పినా.. ఆ తర్వాత తదుపరి విచారణ తేదీని 27గా ప్రకటించింది. కాగా.. కవిత ఇప్పటికే ఈడీ ఎదుట మూడుసార్లు హాజరై.. తన వాంగ్మూలాన్ని ఇచ్చారు.సాక్షిగా పిలిచిన మహిళను తమ ఇంటి వద్ద లేదా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని పిటిషన్‌లో కవిత కోరారు. సీఆర్‌పీసీ సెక్షన్ 160ని ఉల్లఘించి... తనని ఈడీ కార్యాలయానికి పిలిచి విచారిస్తున్నారని కవిత పేర్కొన్నారు. విచారణ సందర్భంగా... ఈడీ అధికారులు మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. గతంలో పలు ఉదాహరణలు ఉన్నాయని కవిత తెలిపారు. ఈడీ అధికారులు వ్యవహరించిన తీరు విస్మయానికి గురి చేసిందని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈడీ అధికారులు కొంత మంది నిందితుల పట్ల ప్రవర్తించిన తీరు తనని ఆందోళనకు, భయానికి గురి చేస్తోందని తెలిపారు. న్యాయవాదుల సమక్షంలో, సీసీ టీవీ కెమెరాల నిఘాల్లోనే విచారణ చేపట్టేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

లక్ష 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

నిజామాబాద్, ఏప్రిల్ 27: జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు లక్ష 20వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా చేశారు.సిబ్బంది ధాన్యం కొనుగోలు చేస్తున్న తీరును ఆయన పర్యవేక్షించారు.కొద్దిసేపు రైతులతో ముచ్చటించి సలహాలు,సూచనలు చేశారు. రెండు కిలోల తరుగు తీస్తున్నారని అదనపు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతులు అవసరమైనంత వరకు ప్రభుత్వం నిర్దేశించిన దాని ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టి మద్దతు ధర పొందాలని సూచించారు. జిల్లాలో 325 కేంద్రాలను ప్రారంభించి లక్ష ఇరవై వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.జిల్లాలో మొత్తం 450 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిని ఉండగా మిగిలిన సెంటర్లను త్వరలో ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పారు. క్రమంగా రైతుల డబ్బులను ఖాతాల్లో వేయడం ప్రారంభించామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. వర్షాలు కురిసి ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉన్నందున రైతులు ఎప్పటికప్పుడు తమ ధాన్యాన్ని ఆరబెట్టి సెంటర్లకు తరలించాలని సూచించారు. వర్షభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు రైతులకు వివరించాల్సిందిగా సెంటర్ ఇన్చార్జిలను సూచించినట్లు చెప్పారు.కొనుగోలు చేస్తున్న సిబ్బందికి రైతాంగం సహకరించాలని చెప్పారు.మండలంలో ఐకెపి, సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం కేంద్రాలను పరిశీలించి పరిస్థితులను తెలుసుకోవాలని ఇన్చార్జి తహసిల్దారును అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు.ఆయన వెంట ఇన్చార్జి తహసిల్దార్ శశిభూషణ్,ఐకెపీ ఏపీఎం చిన్నయ్య,సెంటర్ ఇంచార్జ్ తస్లీమ్,సిసి బ,ాన్కర్,సెంటర్ల నారాయణరెడ్డి,శేఖర్,చెట్టు కింది భూమన్న,తదితరులు ఉన్నారు.

కొనాడు ఎస్టేట్ మిస్టరీ తేల్చే పనిలో సీబీసీఐడీ..

- వాచ్ మన్ హత్య.. దోపిడీకి సంబంధించిన మిస్టరీ లెక్క

-చిన్నమ్మకు కొత్త చిక్కులు

చెన్నయ్ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అమ్మ జయలలిత అనూహ్య మరణంతో చోటు చేసుకున్న పరిణామాలు అన్ని ఇన్ని కావు. తమిళనాడు రాజకీయ ముఖచిత్రం సిత్రవిచిత్రంగా మారిపోవటటంలో అమ్మ మరణం కీలకమని చెప్పాలి. ఇదిలా ఉంటే.. జయలలితకు చెందిన కొడనాడు ఎస్టేట్ లో 2017 నవంబరులో జరిగిన వాచ్ మన్ హత్య.. దోపిడీకి సంబంధించిన మిస్టరీ లెక్క తేల్చేందుకు సీబీసీఐడీ రంగంలోకి దిగింది. ఈ వ్యవహారాన్ని అప్పటి అన్నాడీఎంకే ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. మమా అన్నట్లుగా పూర్తి చేశారు. ఇదిలా ఉంటే.. ఈ విషయాన్ని స్టాలిన్ సర్కారు మాత్రం సీరియస్ గా తీసుకున్నట్లుగా కనిపిస్తోంది.ఇందులో భాగంగా అమ్మకు ఆప్తురాలు శశికళతో పాటు.. ఒక జ్యోతిష్యుడిని కూడా విచారిం చేందుకు వీలుగా నోటీసులు ఇవ్వాలన్న ఆలోచనలో పోలీసులు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి.. ఆయన సన్నిహిత మిత్రుడు ఇలంగోవన్ ను లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. ఇందులో భాగంగా పళనిస్వామికి భద్రతాధికారిగా పని చేసిన కనకరాజ్ సు తాజాగా అధికారులు విచారిం చారు.ఇదిలా ఉంటే పళనిస్వామికి డ్రైవర్ గా పని చేసి అనుమానాస్పదంగా మరణించిన ఉదంతాన్ని సీబీసీఐడీ అధికారులు ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తోంది. కొడనాడు ఎస్టేట్ వాచ్ మెన్ హత్య.. పళనిస్వామి డ్రైవర్ అనుమానాస్పద మరణంలో ఒక జ్యోతిష్యుడికి ఉన్న లింకు లెక్క తేల్చే ందుకు అధికారులు ప్రయత్నిస్తు న్నారు.ఈ వ్యవహారంలో శశికళను కూడా విచారించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎస్టేట్ వాచ్ మెన్ హత్య విషయంలో గతంలో శశికళ వద్ద వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేశారు. తాజాగా ప్రత్యక్ష విచారణ చేపట్టనున్నారు.ఇదంతా చూస్తుంటే.. గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న కొడనాడు ఎస్టేట్ హత్యతో పాటు.. పళనిస్వామ డ్రైవర్ అనుమానాస్పద మరణాలు తమిళ నాడు రాజకీయాల్లో కొత్త ప్రకంపన లకు కారణమయ్యే అవకాశం ఉందని వినిపిస్తోంది.

అనంతపురం జిల్లాలో సిఎం జగన్‌కు రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత

-కాన్వాయ్‌ను అడ్డగించిన రైతులు

అనంతపురం ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఏపీ ముఖ్యమంత్రి జగన్కు అనూహ్యమైన నిరసన వ్యక్తమైంది. కనీసం ఆయన కలలో కూడా ఊహించని విధంగా అనంతపురం జిల్లాలో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత కనిపించింది. సీఎం కాన్వాయ్ ను రైతులు అడ్డగించారు. తమ సమస్యకు పరిష్కారం చూపించాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న సీఎం జగన్ పర్యటన రసాభాసగా మారిపోయింది. బుధవారం సీఎం జగన్ అనంతపురంలో పర్యటించారు. ఈ సందర్భంగానే తమకు న్యాయం చేయాలంటూ.. రైతులు వెంటబడ్డారు.అనంతపురం జిల్లా . సింగనమల నియోజకవర్గం పరిధిలోని నార్పలలో ఏర్పాటు చేసిన జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో సీఎం జగన్ బుధవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన హెలికాప్టర్లో వచ్చారు. తిరిగి కూడా హెలికాప్టర్లో వెళ్లి.. సత్యసాయి జిల్లాలో విమానం ఎక్కాలి.అయితే.. హెలికాప్టర్ మొరాయించింది. దీంతో సీఎం జగన్ రోడ్డు మార్గంలో పుట్టపర్తి బయలు దేరారు. సీఎం జగన్ పర్యటనలో జరిగిన అనూహ్యమైన మార్పు కారణంగా స్థానికపోలీసులకు కూడా సమాచారం అందలేదు. అయితే.. సీఎం వస్తున్నారని.. ప్రజలకు మాత్రం సమాచారం అందింది.ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం మండలం పోతులనాగేపల్లి వద్ద రైతులు సీఎం కాన్వాయ్ను అడ్డుకునేందుకు యత్నించారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసమంటూ తంపర్తి మోటుమర్రు ప్రాంతంలో 210 ఎకరాలు సేకరించిన అధికా రులు.. ఇప్పటి వరకు పరిహారం ఇవ్వ లేదని రైతులు వాపోయారు.పరిహారం ఇప్పించడంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి విఫలమయ్యారని తీవ్ర ఆవేదన చెందారు. సీఎంకు వినతిపత్రం ఇచ్చేందుకే వారు ప్రయత్నించారు. ఈ క్రమంలో కాన్వాయ్ను అడ్డంగా.. మహిళలు పడుకుని నిరసన తెలిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది రైతులను పక్కకు లాగేయడంతో సీఎం కాన్వాయ్ ముందుకు సాగింది.

బీఆర్ఎస్ ఆవిర్భావ సందర్భంగా కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అజయ్,ఎంపీలు

ఖమ్మం, ఏప్రిల్ 27: (నేట నిజం ప్రతినిధి): బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,తన సహచర ఎంపీ బండి పార్థసారథి రెడ్డి,ఎమ్మెల్సీ తాతా మధు,ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలతో కలిసి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.టీ.రామారావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్ లో పార్టీ ప్లీనరీ సందర్భంగా వారు మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి,రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్,ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తదితరులు కు శుభాకాంక్షలు చెప్పారు. అలాగే,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి,రాములు నాయక్,జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,ఖమ్మం గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మహేశ్వరరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులు మంత్రులు కేటీఆర్,మల్లారెడ్డి,అజయ్ కుమార్,రాజేశ్వర్ రెడ్డిలను కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తమ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి వైఎస్ షర్మిల లేఖ

హైదరాబాద్ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసైకి వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లేఖ రాశారు. పేపర్ లీక్‌లో ఐటీ విభాగం పాత్రపై సిట్ దర్యాప్తు నివేదిక కోరాలంటూ గవర్నర్‌కు షర్మిల విజ్ఞప్తి చేశారు.టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేస్‌లో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. ఇప్పటి వరకూ 19 మంది అరెస్ట్ అయ్యారు. మహబూబ్ నగర్‌కు చెందిన తండ్రీకొడుకులు మైసయ్య, జనార్దన్‌లను సిట్ అరెస్ట్ చేశారు. కొడుకు కోసం రెండు లక్షల రూపాయలు పెట్టి ఏఈ పేపర్‌ను తండ్రి కొనుగోలు చేశారు. దీంతో తండ్రి కొడుకులు ఇద్దరినీ అరెస్టు చేసి సిట్ రిమాండ్‌కు తరలించింది. టీఎన్ పీ ఎస్సీ ప్రశ్నపత్రాల కేసు లో తవ్విన కొద్దీ లీకేజీలు బయటికి వస్తున్నాయి. తాజాగా.. డీఏవో (డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్) ప్రశ్నపత్రం కూడా లీకయి.. ఇతరుల చేతికి అందినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. ఇప్పటివరకు ఏఈ, గ్రూప్-1, డీఏవో, టౌన్‌ప్లానింగ్, వెటర్నరీ, ఎంవీఐ, గ్రౌండ్ వాటర్.. ఇలా మొత్తం 7 పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన 15 ప్రశ్నపత్రాలను ప్రవీణ్ రాజశేఖర్‌రెడ్డిల పెన్‌డ్రైవ్, మొబైల్స్‌లో సిట్ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. దాంతో ఆ పరీక్షలన్నింటినీ టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. అయితే వీటిలో గ్రూప్-1, ఏఈ పరీక్షల ప్రశ్నపత్రాలను ప్రవీణ్, రాజశేఖర్ ఇతరులకు విక్రయించినట్లు ఇప్పటిదాకా గుర్తించారు.ఈ మేరకు దర్యాప్తులో భాగంగా 15 మంది నిందితులను అరెస్టు చేసి లోతుగా విచారణ జరిపారు. ఈ క్రమంలోనే డీఏవో ప్రశ్నపత్రాన్ని ప్రవీణ్.. ఖమ్మంకు చెందిన లౌకిక్, సుష్మిత అనే దంపతులకు విక్రయించినట్లు తేలింది. భార్య సుష్మిత కోసం భర్త లౌకిక్ ఈ ప్రశ్నపత్రాన్ని కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఇందుకోసం రూ.10 లక్షలకు ఒప్పందంద చేసుకొని.. ముందుగా రూ.6 లక్షలు ప్రవీణ్‌కు చెల్లించినట్లు నిర్ధారించారు.

పట్టుదల, దీక్ష సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి.....!!

-అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి, ఏప్రిల్ 27 (నేటి నిజం ప్రతినిధి) పట్టుదల ,కృషి తో ఏదైనా సాధించవచ్చన్న దానికి నిదర్శనం మహర్షి భగీరథుడని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.

వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వీరారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు భగీరథుడు గంగను ఆకాశము నుండి భువికి ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందో, అందుకు ఆయన చేసిన కఠోర శ్రమ గురించి వివరించారు. భగీరథ

ఘనంగా భగీరథ మహర్షి జయంతి ఉత్సవం

మహబూబాబాద్, ఏప్రిల్ 27:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలోని సగర (ఉప్పర) కుల దైవమైన శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వి రామచంద్రయ్య శర్మ హాజరై ఈ సంధర్భంగా మాట్లాడుతూ భగీరథుడు గొప్ప ఆదర్శమూర్తి కేవలం సగరులకే కాదు ప్రజలందరి శ్రేయస్సు కోరి తపస్సు చేశాడు. పవిత్ర గంగా జలాన్ని దివి నుండి భువికి దించడానికి కటోర తపస్సు చేసినా అ మహర్షి మానవులందరికీ ఆదర్శమూర్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరురా త్రాగునీరు అందించే మహత్తర కార్యక్రమానికి మన భగీరథ మహర్షి పేరును చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా మిషన్ భగీరథ పేరు పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, పెద్దవంగర మండల సగర (ఉప్పర) సంఘము అధ్యక్షుడు దుంపల వేణుసాగర్ , మండల ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్ , సంఘము నాయకులు కూతురు రోశయ్య, కూతురు బుచ్చయ్య, చిన్న వెంకటరాములు ,క్రిష్ణయ్య ,దేవయ్య ఉప్పలయ్య ,వెంకటమ్మ, సులోచన ,పద్మ ,సుజాత తదితరులు పాల్గొన్నారు

అంబర్పేట్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

హైదరాబాద్, ఏప్రిల్ 27:బతుకమ్మ కుంట అంబర్పేట్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.ఐతే అధికారులు చూసి చూసినట్టు వ్యవహరిస్తూ సమాచారం. జి ప్లస్ టు పర్మిషన్ ఉంటే సెల్లార్ ఫోర్ ఫ్లైవ్ ఫ్లోర్స్ వేసుకుంటున్నా చూసి చూడనట్టు అధికారులు మౌనం వహిస్తున్నారు. ప్రభుత్వ నిబందనలకు వ్యతిరేకంగా ఇష్టం వచ్చినట్టు కట్టుకుంటున్నారు.అక్రమ నిర్మాణాలపై బతుకమ్మ కుంటలో కమిషనర్, జోనల్ కమిషనర్ మరియు ఏసీపీ విజిలెన్స్ ఇన్స్పెక్షన్ పిర్యదుచేసినట్లు శివసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సుదర్శన్ తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు కట్టినా వాళ్లపై ఎఫ్ఆర్ బుక్ చేయాలి ఇంటి ఓనర్ పైన మేస్త్రి పైన మరియు కాంట్రాక్టర్ పైన ఎఫ్ఐఆర్ బుక్ చేయాలి అప్పుడు ఎవరు కూడా ఇల్లీగల్ గా కట్టరు ఐనప్పటికీ మున్సిపల్ అధికారులు చూసి చూసినట్టు వ్యవహరిస్తున్నారు కావునా వాళ్ళ పై కూడా కేసు నమోదు చేయాలని సుదర్శన్ డిమాండ్ చేసారు.

జన నాయకుడిగా ఉదారత చాటుకున్న నీలం మధు ముదిరాజ్.

సంగారెడ్డి ఏప్రిల్ 27 (నేటి నిజం ప్రతినిధి) ఆడ శిశువుకు అండగా మరోసారి ఉదారతను చాటుకున్న నీలం మధు ముదిరాజ్, మంత్రి హరీష్ రావు జన్మదినాన 22 మందికి, బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సందర్భంగా 50 మందికి గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం కింద చిన్నారులకు ఆపన్న హస్తం, ఒక్కొక్కరి పేరు పేరుపైన 5,000 ఫిక్స్డ్ డిపాజిట్ వేయించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్.

ఆడ పిల్ల పుడితే ఇంటికి మహాలక్ష్మి వచ్చిందంటారు,అలాంటి మహాలక్ష్మి లకు తన వంతుగా ప్రోత్సహించేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు,సమాజంలో మహిళల పట్ల గౌరవం పెంపొందలనే సంకల్పంతో తన గ్రామంలో జన్మించిన ప్రతి ఆడ శిశువు కు తన వంతు చేయుతనం దిస్తున్నారు.

మంత్రి కేటీఆర్ గారి గిఫ్ట్ ఏ స్మైల్× కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని జూన్ 2, 2022 న ప్రారంభించిన ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది.

హరీష్ రావు జన్మదినం సంధర్భంగా గతంలో 22 మంది అప్పుడే పుట్టిన ఆడశిశువులకు 5 వేల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన నీలం మధు ఆద్వర్యంలోని ఎన్ఎంఆర్ యువసేన, గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 50 మంది ఆడ శిశువుల పేరు పైన 5 వేల రూపాయల చొప్పున డిపాజిట్ చేసి తన ఉదారతను చాటుకున్నారు.

బీఆర్ఎస్ 22వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 మంది శిశువులకు ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాలని అందచేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడ పిల్లలు ప్రతి ఇంటికి మహాలక్ష్మి అన్నారు. అడపిల్లలని ప్రోత్సహించే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ అడుగుజాడలలో నడుస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా కేసీఆర్ కిట్, ఆడపిల్లల పెళ్ళిలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో చేయుతనందిస్తున్నారన్నారు. మహిళల భద్రతకు దేశంలో ఎక్కడ లేని విధంగా షీ టీం లను ప్రవేశ పెట్టి రక్షణగా నిలుస్తున్నడన్నారు.

తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆనందం వ్యక్తం చేశారు. నేడు దేశవ్యాప్తంగా ప్రజలంతా కేసీఆర్ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దేశం గర్వించదగ్గ నాయకుడైన కేసీఆర్ను ముచ్చటగా మూడోసారి అధికారం కట్టబెట్టి అండగా నిలవాల్సిన తరుణం ఆసన్నమైందని వెల్లడించారు.

సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో తాను మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి తనని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు హెల్త్ ఆఫీసర్ డా.గోపినాయుడు, ఎం పీ ఎచ్ ఏ కృష్ణాప్రసాద్,ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణభుజంగం,శ్రీను,మురళి, వెంకటేష్,రాజ్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, మాజీ పీ ఏ సీ ఎస్ చైర్మెన్ నారాయణ రెడ్డి,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్, ఏ ఎన్ ఎం వాణి,గోపాల్, శ్రీను,అనిల్,నరేష్,వెంకటేశ్, ఆశ వర్కర్లు, మహిళలు, ఎన్ ఎం అర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం

-లారీ ఆటోను ఢీ.. ముగ్గురు దుర్మరణం

నిజామాబాద్ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నిజామాబాద్ పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ఆటోను ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతులు రెంజల్ మండలం జూపల్లి వాసులుగా గుర్తించారు. నిజామాబాద్‌లోని అర్సపల్లి బైపాస్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఇటీవల జిల్లాలోని ఆర్మూర్ మండలం చేపూరు గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. ముగ్గురు యువకులు నందిపేట్ మండల కేంద్రానికి చెందిన వారుగా గుర్తించారు. కొండగట్టుకు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మృతులు సుభాష్‌నగర్‌కు చెందిన ఉమ్మడి అశోక్, మంద మోహన్, రమేష్‌గా గుర్తించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అర్సపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు దుర్మరణం

నిజామాబాద్, ఏప్రిల్ 27: నగర శివారులోని అర్సపల్లి బైపాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం సాయంత్రం నిజామాబాద్ నుంచి రెంజల్ మండలం దూ పల్లి వెళ్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన ఐ చర్ వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. సంఘటన జరిగిన ప్రాంతంలో అతివేగంతో రెండు వాహనాలు ఢీకొట్టుకోగా మృతదేహాలతో పరిస్థితి భయానకంగా మారింది. గాయపడిన వారిని జిల్లా అసుపత్రికి తరలించారు. నిజామాబాద్ లో భవన నిర్మాణ పనులు చేసి ఇంటికి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిసింది సంఘటన స్థలానికి అరవ టౌన్ పోలీస్ లు చేరుకుని విచారణ చేపట్టారు.

అమెజాన్ రెండో దఫా ఉద్యోగుల ఉద్వాసన ప్రక్రియ మొదలు

- రెండో దశ తొలగింపులో మొత్తం 9 వేల మంది ఉద్యోగులు

హైదరాబాద్ ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ ఉద్యోగుల తొలగింపు పరంపర కొనసాగుతోంది. ఎంప్లాయిస్‌పై వేటు వేస్తూ ఏదో ఒక కంపెనీ వార్తల్లో నిలవడం సర్వసాధారణమైపోయింది. ఈ క్రమంలో తాజాగా గ్లోబల్ ఐటీ దిగ్గజం అమెజాన్ రెండో దఫా ఉద్యోగుల ఉద్వాసన ప్రక్రియ మొదలుపెట్టింది.

రెండో దశ తొలగింపులో మొత్తం 9 వేల మంది ఉద్యోగులు ప్రభావితం కాబోతున్నారు. గత నెలలోనే ప్రకటించిన ఈ ప్రక్రియ బుధవారం అధికారికంగా మొదలైంది. ప్రభావిత ఉద్యోగులను కంపెనీ సీఈవో ఆడమ్ సెలిప్స్కి మానవ వనరుల విభాగం అధిపతి బెత్ గలెట్టి బుధవారం నోటిఫై చేశారు. ఈ మేరకు కంపెనీ ప్రకటన విడుదల చేసింది. క్లౌడ్ సర్వీస్ ఆపరేషన్, హ్యూమన్ రిసోర్సెస్ నుంచి మొదలుకొని వేర్వేరు విభాగాల్లో ఈ కోతలు ఉండనున్నాయి.అమెజాన్‌కు అత్యంత లాభదాయక విభాగమైన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సేల్స్ వృద్ధి రేటు పడిపోతుండడమే అమెజాన్ ఉద్యోగుల తొలగింపునకు ప్రధాన కారణమైంది. ఈ ఉద్యోగాల కోత ప్రపంచవ్యాప్తంగా ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. అమెరికా, కెనడా, కొస్టారికా నుంచి మొదలవనుందని తెలిపింది. తమ సంస్థకు ఇది చాలా కఠినమైన రోజు అని అమెజాన్ వెబ్‌సర్వీసెస్ చీఫ్ ఆడమ్ విచారం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 9 వేల మంది అమెజాన్ ఉద్యోగుల తొలగింపు నిర్ణయం చాలా కఠినమైనదని ఆయన అభివర్ణించారు. ప్రభావిత ఉద్యోగులతో సంప్రదింపులను బుధవారం మొదలుపెట్టామని తెలిపారు. అమెరికా, కెనడా, కోస్టారికాలో ప్రభావిత ఉద్యోగులకు నోటిఫికేషన్లను పంపించామని చెప్పారు.తొలగింపునకు గురయ్యే ప్రతి ప్రభావిత ఉద్యోగిని గౌరవప్రదంగా ట్రీట్ చేస్తామని, వేర్వేరు ప్రయోజనాలు లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులకు కీలకమైన ఈ దశలో వారికి సాయం అందిస్తామన్నారు. సెవరేషన్ పేమెంట్, ట్రాన్సిషనల్ హెల్త్ ఇన్సూరెన్స్, జాబ్ ప్లేస్‌మెంట్ సపోర్ట్ వంటి ప్రయోజనాలు ఈ జాబితాలో ఉండనున్నాయని ఉద్యోగులకు పంపిన మెమోలో ఆడమ్ పేర్కొన్నారు.కాగా మొత్తం 18 వేల మందిని తొలగించబోతున్నట్టు గతేడాది నవంబర్‌లో అమెజాన్ ప్రకటించింది. ఇందులో భాగంగానే 9 వేల మంది ఉద్వాసనకు సిద్ధమైనట్టు మార్చిలో కంపెనీ సీఈవో ఆండీ జెస్సీ తెలిపారు. ఆర్థిక మాంద్యం భయాల వెంటాడుతున్న నేపథ్యంలో వ్యయాలను తగ్గించుకోవడమే లక్ష్యంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే నియామకాల నిలుపుదల, కొన్ని ప్రాజెక్టులను పక్కనపెట్టడం, గిడ్డంగుల విస్తరణను నెమ్మదించడం వంటి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

కాపు రిజర్వేషన్లపై ప్రభుత్వంపై వత్తిడి తెండి - హైకోర్టు

అమరావతి, ఏప్రిల్ 27:కాపులకు ఐదు శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై వేసవి సెలవుల అనంతరం జూన్‌లో తుది విచారణ జరుపుతామని హైకోర్టు ప్రకటించింది. విద్యా, ఉపాధి రంగాల్లో ఆర్థికంగా వెనుకబడిన ఉన్నత వర్గాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ తీసుకు వచ్చిన చట్టాన్ని, జీవో 60ను అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామజోగయ్య ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి విదితమే. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్యల తో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. హరిరామజోగయ్య తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ జోక్యం చేసుకుంటూ గత ప్రభుత్వ హయాంలో కాపులకు ఈడబ్ల్యూఎస్ కోటా 10 శాతంలో ఐదు శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ చట్టం తెచ్చిందని గుర్తుచేశారు.

దీనిపై సుప్రీం కోర్టులో దాఖలైన వ్యాజ్యాలను కొట్టేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో ఐదు శాతం కాపులకు ఇవ్వటాన్ని సుప్రీం కూడా సమర్థించిందని అయితే అమల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పందించట లేదన్నారు. విద్యా, ఉపాధి అవకాశాల్లో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలన్నారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఇదిలా ఉండగా ఈడబ్ల్యూఎస్ కోటా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సంబంధించిందని ఇందులో కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించటం రాజ్యాంగ విరుద్ధమని మరో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.. హరిరామజోగయ్య వ్యాజ్యంపై స్పందించిన ధర్మాసనం గతంలో కౌంటరు దాఖలుకు ప్రభుత్వాన్ని ఆదేశించింది. తాజాగా వ్యతిరేక వ్యాజ్యం దాఖలు కావటంతో దీనిపై కూడా స్పందించాలని న్యాయవాది కారుమంచి ఇంద్రనీల్‌బాబు ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఇదే సమయంలో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది చింతల సుమన్ జోక్యం చేసుకుంటూ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై కౌంటరు దాఖలుకు గడువు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది.

వ్యతిరేక వ్యాజ్యంపై కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ని ఆదేశిస్తూ హరిరామజోగయ్య వ్యాజ్యంపై జూన్ 26వ తేదీన తుది విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా కాపు రిజర్వేషన్లకు సంబంధించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చాలా సున్నితమైన అంశమని వ్యాఖ్యానించింది. కోర్టులో వ్యాజ్యాన్ని ఉపసంహరించుకుని ప్రభుత్వంపై ఇతర మార్గాల్లో ఒత్తిడి తీసుకురావాలని హరిరామజోగయ్యకు సూచించింది. లేకపోతే కోర్టులో పెండింగ్‌లో ఉందంటూ ప్రభుత్వం జాప్యం చేసే అవకాశం లేకపోలేదని వ్యాఖ్యానించింది. రిజర్వేషన్ల అమలు అంశంపై జూన్ 26న తుది విచారణ జరపనున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.

భగీరథ మహర్షికి సీఎం జగన్ నివాళి..

అమరావతి, ఏప్రిల్ 27:భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమం, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన చైర్మన్ కర్నాటి రాంబాబు, ఏపీ సగర, ఉప్పర వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ జి.రమణమ్మ, గిద్దలూరు వైయస్ఆర్‌సీపీ పరిశీలకుడు బంగారు శీనయ్య హాజరయ్యారు.

రాఘవుడి సేవలో నారా లోకేష్

అమరావతి, ఏప్రిల్ 27: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థము టిడిపి జాతీయ నాయకులు నారా లోకేష్ గురువారం మంత్రాలయానికి వచ్చారు.

నారా లోకేష్ కి మఠం అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, శ్రీ రాఘ వేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు మెమొంటో శేష వస్త్రం ఫలా పుష్ప మంత్రాక్షికలు పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట మాజీ మంత్రి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,మాజీ మంత్రి అఖిల ప్రియ, తిక్కా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దివాకర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, పన్నాగ వెంకటేశప్ప స్వామి,కోట్ల రాఘవేంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు, ఐపి నరసింహమూర్తి, వ్యాస్ రాజ్ ఆచార్, బిందు స్వామి సిఐ శ్రీనివాసులు ఎస్సై వేణుగోపాల్ రాజు,ఎస్ ఐ కిరణ్,మరియు పోలీస్ సిబ్బందితదితరులు ఉన్నారు.

అత్తింటి వేధింపులకు గృహిణి ఆత్మహత్య

- నిన్ను నువ్వు ప్రశ్నించుకో.. భర్తకు మృతురాలి చివరి లేఖ వైరల్

విశాఖపట్టణం ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); విశాఖ ఆర్కే బీచ్ లో శవమై లభ్యమైన యువతి ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. మొదట్లో ఇక్కడ మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు యువతి ఆత్మహత్యగా భావించారు. వివరాలు రాబట్టిన తరువాత ఆమె పేరు శ్వేతగా.. ప్రస్తుతం ఆమె 5 నెలల గర్భిణీ గా తేలడంతో మరింత లోతుగా లోతుగా విచారణ జరిపారు. ఈ సందర్భంగా పోలీసులు శ్వేత రాసిన ఓ లెటర్ ను బయటపెట్టారు. ఇందులో శ్వేత రాసిన కొన్ని వ్యాఖ్యలను పరిశీలిస్తే కుటుంబ సమస్యలతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇందులో 'నిన్ను నువ్వు ప్రశ్నించుకో..' అని భర్తను ఉద్దేశించి రాయడంపై తీవ్రంగా చర్చించుకుంటున్నారు.శ్వేత కుటుంబ సమస్యలతో తీవ్రంగా మనోవేదన చెందినట్లు తెలుస్తోంది. ఆమె ఆత్మహత్య చేసుకునే ఒకరోజు ముందు ఓ లెటర్ ను రాసి ఇంట్లో పెట్టి రాత్రి 7 గంటల ప్రాంతంలో ఆమె బయటకు వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ సమయంలో ఆమె బ్లూ గౌన్ వేసుకున్నారని అంటున్నారు.అయితే అంతకుముందే అత్తమామలు ఆసుపత్రి పనిమీద బయటకు వెళ్లి తిరిగి వచ్చారు. ఈ సమయంలో శ్వేత కనిపించకపోవడంతో రాత్రి 12 గంటల వరకు వేచి చూశారు. ఆ తరువాత న్యూ పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు అదృశ్యం కేసుగా నమోదు చేశారు.విశాఖ రైల్వే ఆసుపత్రిలో శ్వేత నర్సుగా పనిచేస్తున్నారు. గాజువాక సమీపంలోని ఉక్కు నిర్వాసితుల కాలనీకి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గురువిల్లి మణికంఠతో ఏడాది కిందట వివాహం అయింది. అయితే 15 రోజులు కిందట మణికంఠ కార్యాలయం పనిమీద హైదరాబాద్ కు వెళ్లారు. దీంతో శ్వేత అత్తమామలతోకలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమె చనిపోయే ముందు రోజు తన భర్త మణికంఠతో చాలా సేపు ఫోన్లో మాట్లాడినట్లు వివరాలు సేకరించారు. ఈ సమయంలో వీరి మధ్య మాటా మాటా పెరిగిందని తెలుస్తోంది.ఈ క్రమంలో ఆమె ఓ లెటర్ రాసి బయటకు వెళ్లింది. ఈ లెటర్ లో 'నేను లేకుండా నువ్వు హ్యాపీగా ఉండగలవని నేను అనుకుంటున్నా.. ఏదేమైనా నీ ఫ్యూచర్ న్యూ లైఫ్ కు ఆల్ ది బెస్ట్.. నీతో చాలా మాట్లాడాలని ఉంది. కానీ నేనేమీ మాట్లాడలేకపోతున్నా.. అయితే ఒకసారి 'నిన్ను నువ్వు ప్రశ్నించుకో..' అని లెటర్ లో రాసి ఉంది.ఈ లెటర్ ను చూసి శ్వేత తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. తమ కూతురు అత్తింటి వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుందని ఆరోపిస్తున్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల..

అమరావతి, ఏప్రిల్ 27:ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే నెల 24వ తేదీ బుధవారం నుండి జూన్ ఫస్ట్ తేదీ వరకు జరగనున్నాయి. ఈ మేరకు షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ఇవ్వాల (గురువారం) పత్రికలకు విడుదల చేసింది.

ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో తప్పిన వారి తోపాటు ఇంప్రూమెంట్ కోసం రాసే వారు కూడా ఈ పరీక్షలు రాయవచ్చు. ఉదయం తొమ్మిది గంటల నుండి 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, అదే రోజు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మే 24వ తేదీన ఉదయం సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 1, మధ్యాహ్నం సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 2 పరీక్షలు జరుతాయి. 25వ తారీఖీన ఉదయం ఇంగ్లీష్ పేపర్ 1, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ 2 జరుగుతాయి.

26వ తేదీన ఉదయం మాథ్స్ 1ఎ, బోటనీ పేపర్ 1, సివిక్స్ పేపర్ 1 జరుగుతాయి. మధ్యాహ్నం మ్యాథ్స్ 2ఎ, బోటనీ పేపర్ 2, సివిక్స్ పేపర్ 2 జరుగుతాయి. 27న మ్యాథ్స్ 1బి, జువాలజీ పేపర్ 1, హిస్టరీ పేపర్ 1 జరుగుతాయి. అదే రోజు మధ్యాహ్నం మ్యాథ్స్ 2బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ 2 పరీక్షలు జరుగుతాయి. 29న ఫిజిక్స్ పేపర్ 1, ఎకనమిక్స్ పేపర్ 1 జరుగుతాయి. అదేరోజు మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ 2, ఎకనమిక్స్ పేపర్ 2 జరుగుతాయి. 30వ తేదీన కెమిస్ట్రీ పేపర్ 1, కామర్స్ పేపర్ 1, సోషియాలజీ పేపర్ 1, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్ 1 జరుగుతాయి.

సిఎం జగన్ హెలికాప్టర్ సాంకేతిక లోపం...పలు అనుమానాలు

అమరావతి ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); జగన్మోహన్ రెడ్డి విషయంలో ఎందుకింత నిర్లక్ష్యం చూపుతున్నారో అర్థంకావటంలేదు. జగన్ ప్రయాణించాల్సిన హెలికాప్టర్ సాంకేతిక లోపం కారణంగా ప్రయాణం రద్దయ్యింది. హెలికాప్టర్ లో ప్రయాణాన్ని రద్దుచేసుకుని కారులో నార్పల నుండి పుట్టపర్తికి తిరుగుప్రయాణమయ్యారు. పుట్టపర్తి నుండి గన్నవరంకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. జగన్ ప్రయాణిస్తున్న విమానం లేదా హెలికాప్టర్ లో సాంకేతిక లోపాలు తరచూ బయట పడుతున్నాయి. వివిధ కారణాల వల్ల ప్రత్యేక విమానంలోనే ప్రయాణిస్తుంటారు.ఇపుడు జగనే కాదు గతంలో చంద్రబాబునాయుడు కూడా ప్రత్యేక విమానాల్లోనే ప్రయాణించేవారు. సడెన్ ప్రయాణాల కారణంగా రెగ్యులర్ ప్యాసెంజర్ విమానాల్లో ప్రయాణించటం సాధ్యంకాదు. అయితే ఇపుడు జగన్ ప్రయాణించాల్సిన హెలికాప్టర్లో సాంకేతిక సమస్య తలెత్తటం ఇదే మొదటిసారి కాదు.ఇప్పటికి నాలుగుసార్లు ఇలాంటి సాంకేతిక సమస్యలతో ప్రయాణాలు మార్చుకున్నారు లేదా తిరిగి వెనక్కువచ్చేశారు. గన్నవరం నుండి ఢిల్లీకి వెళ్ళేటపుడు సాంకేతిక సమస్య బయటపడటంతో వెంటనే విమానాన్ని వెనక్కు తెచ్చి గన్నవరంలో దింపేశారు.అంతకు ముందొకసారి తర్వాత రెండుసార్లు హెలికాప్టర్లలో సాంకేతిక సమస్యల కారణంగానే ప్రోగ్రామ్ లు రద్దయ్యాయి. ఒకసారైతే హెలికాప్టర్ బయలుదేరి సాంకేతిక సమస్యతో మళ్ళీ వెంటనే ల్యాండయ్యింది. ముఖ్యమంత్రి ప్రయాణించే ప్రత్యేక విమానం లేదా హెలికాప్టర్ ను సక్రమంగా ఎందుకు నిర్వహించటం లేదన్నదే ఆశ్చర్యంగా ఉంది. వీటి నిర్వహణకు ప్రత్యేకమైన టెక్నికల్ నిపుణులుంటారు. అయినా ప్రయాణించేటపుడు లేదా ప్రయాణానికి ముందు సాంకేతిక సమస్యలు బయటపడుతున్నాయంటే అర్థమేంటి ?దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కూడా హెలికాప్టర్ ప్రయాణంలో మరణించిన

సూర్యపేట సిగలో మరో మణిహారం.. సమీకృత విద్యుత్ సర్కిల్ కార్యాలయం

- జమ్మిగడ్డ 33/11 కేవీ ప్రాంగణంలో..ఈ నెల 30 న శంకుస్థాపన
- ఏడుకోట్ల 15 లక్షల మంజూరు ..విద్యుత్ శాఖామంత్రి జగదీష్ రెడ్డి

సూర్యపేట ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సూర్యపేట సిగలో మరో మణిహారం మెరవనుంది.సమీకృత విద్యుత్ సర్కిల్ కార్యాలయం మంజూరు అయ్యింది.ఈ మేరకు టి యస్ యస్ పి డి సి ఎల్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.ఒకే చోట సర్కిల్ (యన్ ఇ)కార్యాలయం,డివిజనల్ ఇంజినీర్ కార్యాలయంతో పాటు సబ్ డివిజనల్ ఇంజినీర్ కార్యాలయం,ఈ ఆర్ ఓ కార్యాలయం భవనాలు నిర్మించేందుకు గాను ఏడూ కోట్ల 15 లక్షల 61 వేల 885 రూపాయలను మంజూరు చేశారు.విద్యుత్ వినియోగ దారులకు అనువుగా ఒకే చోట విద్యుత్ కార్యాలయాలు ఉండే విదంగా మంత్రి జగదీష్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి మంజూరు చేయించారు.జిల్లా అభివృద్ధిపై మరోసారి తనదైన ముద్ర వేసుకున్నారు

ఒకే పని మీద విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగి కాలయాపన చేసుకోకుండా ఉండేందుకు చేసిన ఈ ఏర్పాటు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సూర్యపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రాంగణంలో ఈ సమీకృత కార్యాలయ భవనాలు నిర్మించ నున్నారు.ఈ మేరకు ఈ నెల 30 న భవన నిర్మాణ పనులను మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా జరిపించేందుకు విద్యుత్ శాఖాధికారులు నిర్ణయించారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు జిల్లాగా రూపాంతరం చెందిన సూర్యపేటలో ఇప్పటికే మెడికల్ కళాశాల,సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనాలు,యన్ పి కార్యలయం,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తో ప్రగతి వైపు పరుగులు పెడుతున్న సూర్యపేట జిల్లా కేంద్రంలో విద్యుత్ స్టోర్స్ ను మంజూరు చేయించడంతో మారుమూల రైతాంగానికి పని సులువుగా మారింది.దానికి తోడు ఏకంగా జిల్లా కేంద్రంలో సమీకృత విద్యుత్ శాఖా కార్యాలయాల భవనాలు నిర్మించడతో ఇకపై విద్యుత్ వినియోగ దారులకు పనులు సులబతరమౌతాయి.

వచ్చే నెలలో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ కరీంనగర్ పర్యటన

-50వేల మందితో అంబేద్కర్ స్టేడియంలో అసెంబ్లీ ఎన్నికల శంఖరావ బహిరంగ సభ
- ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

కరీంనగర్, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): వచ్చే నెలలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ కరీంనగర్ లో పర్యటించనున్నట్లు ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటి సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. గురువారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ 50వేల మందితో అంబేద్కర్ స్టేడియంలో అసెంబ్లీ ఎన్నికల శంఖరావం పూరించడానికి, భారీ బహిరంగ సభకు తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కరీంనగర్ కు వస్తున్నారని, పూర్తిస్థాయి బహిరంగ సభ వివరాలు త్వరలోనే వెల్లడిస్తమన్నారు. ఇక కరీంనగర్ నుండి ఎంఐఎం బృందం, తమ అధినేత ఆదేశాల మేరకు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళుతున్నట్లు చెప్పారు. బీజాపూర్ జిల్లాలోని బసవన్న బాగేవాడి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ అభ్యర్థి అల్లాహ్ భఖష్ బీజాపూరి తరపున మూడు మండలాల్లో ప్రచారం కోసం వెళ్లాలని ఎంఐఎం కేంద్ర కార్యాలయ ఇంచార్జి నజీరుల్ హఖ్ ద్వారా తమకు ఆదేశాలు అందినట్లు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి కర్నాటక కు ప్రయాణం అవుతామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఫిరోజ్ అఖీల్, కార్పొరేటర్ ఎండి. శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అలిబాబా, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

తిరుమలలో పారిశుధ్య కార్మికుల సమ్మె సరికాదు : టీటీడీ

తిరుపతి ఏప్రిల్ 27: తిరుమలలో భక్తులకు ఇబ్బంది కలిగించేలా సులభ్ పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగడం సరైందని కాదని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. ముందస్తు నోటీసు లేకుండా తీసుకున్న ఈ నిర్ణయంపై టీటీడీ యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారులు, ఉద్యోగులు భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు చైర్మన్ చెప్పారు.

ఇదే సందర్భంలో కార్మికుల బెదిరింపులను టీటీడీ లెక్క చేయదనే విషయం గుర్తించాలన్నారు. భక్తులను మోసగించేలా కొన్ని ఫేక్ వెబ్‌సైటు వ్యవహరిస్తున్నాయని అలాంటి వాటిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక కృషి..

టీటీడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి టీటీడీ ప్రత్యేక కృషి చేస్తోందని చైర్మన్ వెల్లడించారు. తిరుపతిలోని వినాయకనగర్ టీటీడీ క్వార్టర్స్ లో ఉద్యోగుల కోసం రూ 1.40 కోట్లతో నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఉద్యోగుల 20 సంవత్సరాల కల అయిన ఇంటిస్థలాలను సాకారం చేశామన్నారు.

ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు పొందేందుకు ఈహెచ్ఎస్ అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు మరింతగా భక్తుల సేవ చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎస్టేట్ ఓఎస్డీ మల్లిఖార్జున, డిప్యూటీ ఈవో స్నేహలత పాల్గొన్నారు.

దారుస్సలాం ఎంఐఎం కార్యాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ టి. సంతోష్ కుమార్..

-తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

కరీంనగర్, ఏప్రిల్ 27: (నేటి నిజం ప్రతినిధి): ఎంఐఎం కార్యాలయాన్ని గురువారం మాజీ ఎమ్మెల్సీ టి సంతోష్ కుమార్ సందర్శించారు. ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను పురస్కరించుకుని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇద్దరు భేటీ అయి ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సమకాలీన రాజకీయ స్థితి గతులు, తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. గతంలో రవీందర్ సింగ్, పురుషోత్తం మల్ల శ్రీనివాస్, రోహిత్ రావు తదితరులు దారుస్సలాంను సందర్శించగా, ప్రస్తుతం మాజీ ఎమ్మెల్సీ టి. సంతోష్ కుమార్ సైతం ఈద్ సందర్భంగా శుభాకాంక్షలు తెలపడానికి ఎంఐఎం కార్యాలయానికి వచ్చి ఎంఐ ఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో భేటీ రాజకీయ ప్రాధాన్యత ను సంతరించుకుంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం మద్దతు ఎంత కీలకమనే అంశం కరీంనగర్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

పోచమ్మ, మైసమ్మలకు డాక్టర్ గోలి మోహన్ ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండల కేంద్రంలో మున్నూరు కాపు కుల బాంధవులు గురువారం పోచమ్మ, మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ గోలి మోహన్ కుల బాంధవుల ఆహ్వానమేరకు బోనాల వేడుకలో హాజరై, పోచమ్మ, మైసమ్మలకుదర్శించుకున్నారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా

డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ మున్నూరు కాపులు రాష్ట్రానికి, దేశానికి వెన్నుముకలాంటివారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక ప్రణాళికతో గ్రామంలోని యువతకు, మహిళలకు, రైతులను ఆదుకుంటానని అన్నారు.వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. పోచమ్మ తల్లి గ్రామ ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రకృతి వైరుధ్యాలు జరగకుండా కాపాడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల బాంధవులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

దేశంలో మొట్టమొదటి కలర్ అండ్ ట్రెండ్ కన్సల్టింగ్ స్టూడియో ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): భారతదేశపు మొట్టమొదటి కలర్ అండ్ ట్రెండ్ కన్సల్టింగ్ స్టూడియో ఫ్రీడమ్ ట్రీ, హైదరాబాద్‌లో తన మొదటి స్టోర్‌ను ప్రారంభించింది. అప్ మార్కెట్ జూబ్లీ హిల్స్‌లో ఉన్న ఫ్రీడమ్ ట్రీ యొక్క ట్రెండీ కలర్ కోఆర్డినేటెడ్ కలెక్షన్‌లు మరియు డిజైనర్ శ్రేణులు అందుబాటులో ఉండే అవతార్‌లో వినూత్న శైలిని నింపేందుకు రూపొందించబడ్డాయి.ఫ్రీడమ్ ట్రీ అనే పేరు బ్రాండ్ యొక్క నైతికతను ప్రతిబింబిస్తుంది - ఫ్రీడమ్ ఆఫ్ బీయింగ్, ఫ్రీడమ్ ఆఫ్ చాయిస్ మరియు ఫ్రీడమ్ ఆఫ్ థాట్, ఇది ప్రజలు ఆనందంగా రూపొందించిన మరియు అనవసరమైన ఉత్పత్తులను వారి ఇంటికి స్వేచ్ఛగా తీసుకెళ్లడానికి అనుమతిస్తుంది.ఫ్రీడమ్ ట్రీ 1990లలో లతికా ఖోస్లాచే స్థాపించబడిన సంఐఇఇ ఓంఐజఓం అని పిలువబడే మరొక చిన్న కానీ అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్‌లో దాని పుట్టుకను కలిగి ఉంది. ఇది ఇంటి కోసం భారతదేశం యొక్క మొదటి సమకాలీన డిజైన్ బ్రాండ్. ఫ్రీడమ్ ట్రీ వాస్తవానికి టేకేట్ మలుమాలో ఉత్పత్తి చేయబడిన డిజైన్‌లలో ఒకదాని నుండి దాని పేరును తీసుకుంది - ఇది దట్టమైన మరియు గొప్ప జీవన వృక్షం (శైలీకృతమైనది) మరియు సిరామిక్స్, వస్త్రాలు మరియు ఇతర డెకర్‌లపై కనిపిస్తుంది.

లాంచ్‌లో ఫ్రీడమ్ ట్రీ డిజైన్ వ్యవస్థాపకురాలు మరియు డైరెక్టర్ లతికా ఖోస్లా మాట్లాడుతూ, "నేను తిరిగి హైదరాబాద్‌కు వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఈ శక్తివంతమైన నగరం నా బాల్యంలో ఒక ముఖ్యమైన భాగం, మరియు అది మళ్ళీ మనల్ని ముక్తకంఠంతో స్వాగతించింది. ఈ నగరం రూపొందించిన వివిధ కళలు మరియు చేతిపనులలో స్పష్టంగా కనిపించే డిజైన్ సున్నితత్వాలకు నగరం ప్రసిద్ధి చెందింది. ఫ్రీడమ్ ట్రీలో, డీప్ కలర్ సైన్స్‌తో డిజైన్ చేయబడినందున ప్రతిదీ "సరిపోలుతుంది" అనే విశ్వాసాన్ని కస్టమర్‌లకు అందించే ఆధునిక మరియు సమకాలీన సేకరణలను రూపొందించడానికి హస్తకళా ప్రతిభ మరియు సంప్రదాయం యొక్క లోతైన సిరలను నొక్కాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఫ్రీడమ్ ట్రీ డిజైన్ బిజినెస్ హెడ్ రిషబ్ ఖోస్లా మాట్లాడుతూ, "మా తదుపరి స్టోర్‌ని తెరవడానికి హైదరాబాద్ మాకు ఒక వ్యూహాత్మక ఎంపిక. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ నగరం, వివేకం గల వినియోగదారుల కోసం మా ఉత్పత్తుల శ్రేణిని మరియు సేకరణలను ప్రదర్శించడానికి మాకు అవకాశం కల్పించడమే కాకుండా, ఈ నగరం అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా ఉన్న ఆర్కిటెక్ట్‌లు మరియు ఇంటీరియర్ డిజైనర్‌లతో కలిసి పని చేయడానికి కూడా అనుమతిస్తుంది.

ఏపీ జెన్కో థర్మల్ కేంద్రంలో ప్రమాదం.. ఇద్దరికి తీవ్రగాయాలు

అమరావతి, ఏప్రిల్ 27:: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య ఏపీ జెన్కో బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రంలో గురువారం విద్యుత్ ప్రమాదం జరిగింది.

థర్మల్ విద్యుత్ కేంద్రంలోని ఎలక్ట్రికల్ బ్రేకర్ పేలడంతో ఇద్దరు కార్మికులు అయినటువంటి సురేష్, కార్తీక్ లు తీవ్రంగా గాయపడ్డారు. ఒక్కసారిగా బ్రేకర్ పేలడంతో కార్మికులను మంటలు చుట్టుముట్టాయి. ఏపీ జెన్కో సీసీ ఆర్ లోని ఏ హెచ్ పి విభాగంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎలక్ట్రికల్ బ్రేకర్ పేలుడు వేగానికి కార్మికుడు సురేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ముఖం చేతులు కాళ్లు తీవ్రంగా కాలిపోవడం జరిగింది. కార్తీక్ స్వల్పంగా గాయపడ్డాడు.

గాయపడిన కార్మికులు ఇద్దరు ప్రైవేట్ హాస్పిటల్ నందు వైద్య చికిత్సలు పొందుతున్నారు. ఈ సంఘటనతో ఏపీ జెన్కో కార్మికులు భయాందోళనకు గురైనారు. ఈ ప్రమాదంపై ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఉన్నతాధికారులు పూర్తి బాధ్యత వహించాలని ఏపీ జెన్కో కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

లక్ష్య సాధనకు... మహర్షి భగీరథుడి నీ స్ఫూర్తిగా తీసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని జిల్లా అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. ఆయన్ను స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. మహనీయుల గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత విశేషాలను ప్రజలకు తెలియజేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలను నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీఓ టి శ్రీనివాస్ రావు, కలెక్టరేట్ జీనీ బి గంగయ్య, సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-సిఐటియు, రైతు సంఘాల నాయకుల డిమాండ్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనిసిఐటియు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.వేములవాడ పట్టణంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముక్తికాంత అశోక్ లు మాట్లాడుతూగత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వరి పొలాలు, మామిడి తోటలు, కూరగాయ తోటలు పెద్ద ఎత్తున నష్టపోవడం జరిగిందని, ప్రభుత్వము వెంటనే వ్యవసాయ అధికారులతోని సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు ఎకరాల 25 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు క్రాప్ లోను తీసుకునేటప్పుడు బ్యాంకు వాళ్లు వరి పంట గాని, పత్తి పంట గాని ఇన్సూరెన్స్ చేయించుకోవడం అనేది జరుగుతుందని, కానీ రైతులు పంటలు ఎప్పుడు నష్టపోయినప్పటికీ ఈ ఇన్సూరెన్స్ వర్తింప చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత తొమ్మిదేళ్లలో ఒక నాలుగైదుసార్లు వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం అనేది ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు గ్రామ గ్రామాన తిరిగి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారు. అటు బ్యాంకు నుంచి కూడా ఇన్సూరెన్స్ ద్వారా వచ్చే డబ్బులు కూడా ఇప్పించే బాధ్యత వ్యవసాయ అధికారులు, ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఐదు సంవత్సరాల కింద కూడా వర్షానికి నిమ్మపెల్లి, వట్టిమల్ల, కొండాపూర్, వెంకటరావుపేట గ్రామాలు మొత్తానికే నేలపాలై ఒక్క గింజ కూడా తీసుకొని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇటు అధికారులు అటు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు మొత్తం పోయి ఫోటోలు దిగి ఆదుకుంటామని చెప్పడం జరిగిందని, ఇప్పటికీ రెండేళ్లయినా నష్టపరిహారం ఇంతవరకు అందలేదన్నారు. వడగళ్ల వానలకు నష్టపోయిన రైతుల ఎకరానా 25 వేల చొప్పున ఇవ్వాలని సిఐటియు, రైతు సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సర్వే చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున కలెక్టర్ ముట్టడి చేయడం జరుగుతుందన్నారు.

మృతుడి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): కథలాపూర్ మండలం తానీడ్రియాల గ్రామంలో మరణించిన పానుగంటి అరుణ్ (25) కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచులు గడీల గంగా ప్రసాద్, ఎంజీ రెడ్డి, ఎంపీటీసీ రమేష్ గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్క సంజీవ్, ఉప సర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్, కాసారపు జలంధర్, జనార్ధన్, మహేష్, రాజేష్, ఆది రెడ్డి, అజయ్, శశి, వినోద్, జలంధర్, ప్రసాద్, రాజు, ప్రతాప్ రెడ్డి, ప్రశాంత్, సాగర్, సతీష్, సంజీవ్, అరుణ్, శ్రీనివాస్, అనిల్ గౌడ్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేదిలేదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సభకు జనం రాలేదని ఎమ్మెల్యే రమేష్ బాబు మాటలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ

స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు.

స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పాదయాత్ర జనమే రాలేరని అనడం సబబు కాదని అన్నారు. ఎమ్మెల్యే జర్మనీలో ఉంటే రేవంత్ రెడ్డి సభకు జనం రాలేదని ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అయింది తప్ప ప్రజలకు ఏమి చేసింది లేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు ఎంతోమందికి ఉద్యోగాలు ఇచ్చామని, టిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారనేది బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

స్థానిక ఎమ్మెల్యేగా ఉండి ఈ ప్రాంతానికి ఏమిచేశారని నిలదీశారు.

ఉన్న చెరువును పూడ్చడం తప్ప అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. వేములవాడ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని, పలు మార్లు కూలిపోయినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

వడగండ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సింది పోయి పార్టీ ఆవిర్భావ సభలోని పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు వెంటనే చేపట్టాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు

ముఖ్యమంత్రి కేసీఆర్ వేములవాడ రాజన్నకు ఏటా 100 కోట్లు అని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, దీనిపై ఎమ్మెల్యే అసెంబ్లీలో ఒక్కసారి కూడా మాట్లాడలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. రానున్న ఎలక్షన్ లో తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, వస్రాది కృష్ణ గౌడ్, అక్కనపెల్లి నరేష్, మామిడాల శ్రీకాంత్, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, కోలకాని రాజు, నాగుల మహేష్ గౌడ్, దాడి మల్లేశం, ఆటో లింగం, తదితరులు ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.